ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, ఆగస్టు 21, 2025 | సంపుటి - 21 | సంచిక 337 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

### ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు



**న్యూఢిల్లీ,ఆగష్టు20(నినాదం):**

ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. 2

## రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్ ! 6

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

**అవసరమైతే నియంత్రణ విధించండి**

**అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి** 6

**న్యూఢిల్లీ, నినాదం:**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగి పోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది.



6

## ఢిల్లీలో అనూహ్య ఘటన

- సీఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సీఎం రేఖాగుప్తా చెంపపై కొట్టిన యువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం అతిషి

## త్వరలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**నకిలీ మందుల అమ్మకాలపై కఠిన రూల్సు**

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ** 2

## గిరిజన తండాల్లో మౌళిక వసతులకు పెద్దపీట

- గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు
- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్



2

## ఏసీబీ వలలో కోదాడ ఫారెస్ట్ బీట్ అధికారి

- 20000 లంచం తీసుకుంటూ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఏసీబీ...
- ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే చట్టం ప్రకారం చర్యలు
- ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్‌ను సంప్రదించాలని కోరిన అధికారులు..

## ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో సమస్యలకు



# శాశ్వత పరిష్కారం

## మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

- హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 20 (నినాదం) :**

ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో నెలకొని ఉన్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చేపట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం మరియు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం చారిత్రాత్మక నగరం, అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ గుర్తింపు పొందడానికి ఆనాటి కూలీ కుతుబ్ షాహీ నుంచి ఈనాటి వరకు ఎంతోమంది కృషి చేశారని తెలిపారు. వారి కృషి వల్లే ప్రపంచ చిత్రపటంలో ఒక గొప్ప నగరంగా హైదరాబాద్ కు కీర్తి ప్రతిష్టలు దక్కాయని అన్నారు.

▸▸తరువాయి2లో..

## రవి బన్ గయా రఫీ.. షాదీ కేలియే..

- పాతికేళ్లకే మూడు పెళ్లిళ్లు
- ముస్లిం ధృవీకరణ పత్రమిచ్చిన ఎంపిజే
- మూడో భార్య ఫిర్యాదుతో వెలుగులోకి
- కేసు నమోదు చేసిన పోలీసులు



**(నినాదం ప్రతినిధి - హైదరాబాద్)**

పాతికేళ్ల వయసుకే నిత్య పెళ్లి కొడుకుగా మారిన ఓ యువకుని ఉదంతమిది. ఏకంగా హిందువు నుండి ముస్లిం గా మారి మరీ ముస్లిం అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. మూడో భార్యకి కథంతా తెలిసిపోవడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది. ముచ్చటగా మూడు పెళ్లిళ్లు చేసుకున్న రఫీ(వీ) భాయ్ పై అత్తాపూర్ పోలీసులు పలు సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. 2లో..

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

- జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు
- రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సీఎం చంద్రబాబు



5 వివరాలు

## 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

- ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం
- ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్20(నినాదం):**

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ▸▸తరువాయి2లో

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు
- విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

వివరాలు 2



## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు**

- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కేసీఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

- ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
- మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
- యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
- అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్

వివరాలు 2





## గోదావరి ఉగ్రరూపం

- కాళేశ్వరం వద్ద మొదటి హెచ్చరిక జారీ
- ములుగు రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- అధికారుల అప్రమత్తం
- గోదావరి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ టిఎస్ దివాకర

3

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్/ ములుగు ప్రతినిధి ( నినాదం):**



# 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

**మొదటిపేజీ తరువాయి**

దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీయేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**న్యూఢిల్లీ, నినాదం:**

జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# రవి బన్ గయా రఫీ.. షాదీ కేలియే..

**మొదటిపేజీ తరువాయి**






రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కు చెందిన ఇఎన్ రవికుమార్ కు 2017 హైదరాబాదులోని ఆర్య సమాజ్ లో ఫిర్యాది తో వివాహం జరిగింది. కొంతకాలం అనంతరం భార్యతో స్వల్ప విభేదాలు రావడం, ఆర్థికంగా ఉన్న నగలతో పాటు నగదు కూడా తీసుకోవడం తదితరాంశాలతో ముస్లిం అమ్మాయి రవికుమార్ అలియాస్ రఫీ పాత స్టోరీని తెలుసుకున్నది. గతంలో హిందూ సంప్రదాయాల ప్రకారం రెండు వివాహాలు అయినట్టు ఆమె గుర్తించింది. తాను మోసపోయానని గ్రహించి అత్తాపూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వయసు తక్కువ చెప్పి మరీ చిన్న వయసు అమ్మాయిలను మోసం చేస్తున్నట్లు ఆమె గుర్తించింది. ఇదే విషయమై పోలీసులు కూడా సీరియస్ గానే విచారణ చేస్తున్నట్లు సమాచారం.

**ధ్రువీకరణ పత్రం ఇచ్చిన ఎంపీజే**

కాగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపిజె) అనే ముస్లిం సంస్థ యాక్సెప్టెన్సీ ఫర్ ఇస్లాం అనే ధ్రువీకరణ పత్రం 2020లో ఇచ్చింది. ఏమి పరిశీలించి ఇచ్చారో ఎలా ఇచ్చారో తెలియదు కానీ మనోడు షాది కేలియే రఫీ బన్ గయా. ముచ్చటగా మూడు పెళ్లిళ్లు చేసుకున్న రవి అలియాస్ రఫీ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నో రకాలుగా విచారణ చేసి పెళ్లిళ్లు చేసే అవకాశం ఉంది. అయినప్పటికీ కూడా హైదరాబాదు లాంటి నగరాల్లో సైతం ఇలాంటివి జరుగుతున్నాయంటే అమ్మాయిలు, తల్లిదండ్రులు కాస్త ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# యూరియా కొరత తీర్చండి

### లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్రతాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండిరది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.



# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

### ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో
# సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మొదటిపేజీ తరువాయి**

ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందని, తెలంగాణలోనూ హైటెక్ సిటీ అభివృద్ధికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసిందని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన కంపెనీలు ఇక్కడికి వచ్చాయంటే ఆనాటి ముఖ్యమంత్రుల దూరదృష్టినే కారణం మూసీ ప్రక్షాళన, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. ఆనాడు హైటెక్ సిటీ నిర్మాణాన్ని కూడా కొంతమంది అవహేళన చేశారన్నారు. హైదరాబాద్ నగరానికి బెంగుళూరు, చెన్నె లాంటి నగరాలతో కాదు పోటీ టోక్యో, న్యూయార్క్ లాంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతుందని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ, అది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ అని అన్నారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని, గోదావరి జలాలను తీసుకొచ్చి 365 రోజులు మూసీలో నీరుండేలా రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. మధ్యతరగతి ప్రజల కోసం నగరంలో రాజీవ్ స్వగృహ భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే నగర అభివృద్ధితో పాటు నగర విస్తరణ జరగాలి అని సూచించారు. ఇంటిగ్రేటెడ్ సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చెప్పబోతున్నామని, ఆదాయాన్ని ఇచ్చే రిజిస్ట్రేషన్ కార్యాలయాల రూపురేఖలు మార్చే ప్రయత్నం చేస్తూ, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామన్నారు. ఫైవ్ స్టార్ హోటల్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ స్థాయిలో సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నిర్మిస్తామని, ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామన్నారు. 2 జూన్ 2026 రాష్ట్ర అవతరణ దినోత్సవము నాటికి 11 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి గారికి సూచిస్తున్నా అన్నారు. 2034 ప్రపంచమంతా హైదరాబాద్ నగరంవైపు చూస్తుందని, ఆ స్థాయిలో నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువే అలాంటి దొంగల పని పట్టాల్సింది మీరేనని సిఎం అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెల్లుతున్నామని, పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగ అభివృద్ధి చేసి ప్రపంచంలో మొదటి స్థానంలో కృషి చేస్తున్నామని, దాదాపు 50 వేల చదరపు అడుగుల స్థలంలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అన్ని హంగులతో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్టాంప్స్ మరియు రిజిస్ట్రార్ స్పెషల్ సెక్రెటరీ రాజీవ్ గాంధీ హన్మంతు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఫారెస్ట్ బీట్ అధికారి






**కోదాడ,ఆగస్టు 20 (నినాదం):**

కోదాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఫారెస్ట్ బీట్ అధికారి అనంతుల వెంకన్న బుధవారం నల్గొండ రేంజ్ యూనిట్ ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు.... వివరాలు ఇలా ఉన్నాయి... కలప వ్యాపారానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఓ ఫిర్యాదుదు నుండి 20వేల లంచాన్ని డిమాండ్ చేశారు.. దీంతో ఆ ఫిర్యాదుదారుడు నల్గొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.. సదరు అధికారులు ఫిర్యాదుదారుడు ఫారెస్ట్ బీట్ అధికారి అనంతుల వెంకన్న కు 20000 ఇవ్వగా ఆ సొమ్మును బైక్ ట్యాంక్ కవర్ జేబులో పెడుతుండగా నల్గొండ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సదరు 20 వేల లంచం మొత్తాన్నిస్వాధీనం చేసుకున్నారు.... పట్టుబడ్డ ఫారెస్ట్ బీట్ అధికారిని అరెస్టు చేసి హైదరాబాదులోని నాంపల్లి ఏసీబీప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తామని నల్గొండ ఏసీబీ అధికారులు తెలిపారు.. వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే చట్టం ప్రకారం చర్యలు తీసుకునేందుకు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ను సంప్రదించాలని.. వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎసిబి అధికారులు తెలిపారు

**ఏడు నెలలు... ఏసీబీ వలలో చిక్కిన ఏడుగురు అధికారులు**

ఉమ్మడి నల్గొండ జిల్లాలలో ఏడాది ఇప్పటికే ఏడుగురు అవినీతి అధికారులు ఏసీబీ వలలో చెక్కారు. ఏడు నెలల కాలంలోనే ఏడుగురు అధికారులు ఏసీబీకి చిక్కడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల గుండెల్లో భయం నెలకొంది. గత రెండేళ్లలో 18 మంది అవినీతి అధికారులు పట్టుబడగా ఏడాది ఏడు నెలల కాలంలోనే ఏడుగురు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు.

**ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు ఏసీబీలకు పట్టుబడ్డ అధికారులు**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నకిలీ వైద్యులు కేసులో డీఎస్పీ పార్థసారధి, పట్టణ సీఐ వీర రాఘవులు రూ.18లక్షలు డిమాండ్ చేయగా పక్కా ఆధారాలతో మే 12 ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గత నెల 18న హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ విజేతరెడ్డి రూ.12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏప్రిల్ నెలలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న కేసులో చింతలపాలెం పోలీస్ స్టేషన్లో ఓ వ్యక్తికి బెయిల్ ఇచ్చేందుకు రూ.10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ అంతిరెడ్డి పట్టుబడ్డారు. పెన్పాహహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారంలో రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, చౌటుప్పల్ ట్రాన్స్కో కార్యాలయంలో ఏడీ శ్యాంప్రసాద్ రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. తుంగతుర్తి గతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో జనవరి 12న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులో లంచం తీసుకుంటూ ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ నాగరాజులు పట్టుబడ్డారు. ఈ కేసులో రూ.140లక్షలు డిమాండ్ చేయగా రూ.10వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. బుధవారంకోదాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఫారెస్ట్ బీట్ అధికారి అనంతుల వెంకన్న పట్టబడ్డాడు.

# త్వరలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్, నినాదం:**

త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహారించాలని నిర్ధేశిరచారు. డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ -టె-స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ- ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# తండాల్లో మౌళిక వసతులకు పెద్దపీట

**హైదరాబాద్,నినాదం:**

రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రా(ని)కి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పింఛన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడిరచారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు : కేటీఆర్

**హైదరాబాద్,ఆగష్టు20(నినాదం):**




పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

**కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు**

ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు.
బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢల్లీలో మాకు ఏ బాస్ లేడు.మాకు ఢల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించే వారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్త శుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికి వచ్చే పార్టీలు కాదు. రెండు ఢల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

# ఆస్పత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి



**ఆకస్మిక తనిఖీ సందర్బంగా పరిసరాలను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు20 (నినాదం):** జిల్లాలోని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రహరీ గోడ నిర్మించి, గేటు ఏర్పాటు చేసుకోవాలని అత్యంత అవసరమైన మౌళిక వసతులకు వెంటనే నివేదికలు పంపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులకు సిబ్బందికి ఆదేశాలు చేశారు. బుధవారం శామీర్ పేట్ మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఆసుపత్రిలో సమస్యల పై మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి ఆరా తీసారు. పై కప్పు నుండి వాటర్ లీకేజీ, బెడ్స్ కొరత, వాష్ రూమ్స్ నిర్వహణలో లేవని, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కలెక్టరుకు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఆసుపత్రి భవనం పైన నీరు లీకేజ్ కాకుండా రేకులతో షెడ్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, బెడ్స్, వాష్ రూమ్స్ నిర్వహణకు అవసరమైన నిధులు ఇస్తానన్నారు. ఫీవర్ సర్వే జరుగుతుందా అని, డెంగూ కేసులు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ అడుగగా, ఈ నెలరెండు డెంగూ కేసులు నమోదు అయ్యాయని, వారికి చికిత్స అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ల్యాబ్, లేబర్ రూం, స్టోర్ అన్ని విభాగాలను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరి రెడ్డి, డిసిహెచ్ ఎస్ సునీత, మెడికల్ ఆఫీసర్ శివకిరణ్, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు) గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడీ గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**సవరణ**

బిజినెస్ స్టాండర్డ్ & నినాదం వార్తాపత్రికలో 12-08-2025న ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకపు నోటీసును రెఫరెన్స్ చేస్తూ, అనుకోకుండా ఆ మొత్తంలో మేము రూ.57065114.42/- (ఐదు కోట్ల డెబ్బై లక్షల అరవై ఐదు వేల నూట పద్నాలుగు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) అని పేర్కొన్నాము, ఇది ఈ క్రింది విధంగా చదువుకోవలెను: రూ.5,93,94,533.84/- (ఐదు కోట్ల తొంభై మూడు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల ముప్పై మూడు మరియు ఎనిమిది నాలుగు పైసలు మాత్రమే). ఇతర విషయాలలో ఎట్టి మార్పులేదు.

ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (అధీకృత అధికారి) తరఫున



**PUBLIC NOTICE**

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD.**

Member of National Stock Exchange (NSE) TM Code: 90112, Bombay Stock Exchange Ltd (BSE) TM Code: 6670, Multi Commodity Exchange of India Limited (MCX) TM Code: 56710, with SEBI Reg No: INZ000156038.

This is to inform you that we have initiated the process of Disciplinary Action of our below-mentioned Authorised Person (AP).

| Name of the Authorised Person | Trade Name of the AP | Pan No. | Address of AP | AP Registration No. |
|---|---|---|---|---|
| M Nareshkumar | M Nareshkumar | AVOPM2377D | 18 4 143 A 57 Kalvagadda, Gayatri Nagar Hanuman Temple,Hyderabad, Andhra Pradesh-500053 Mobile No: 9160805678 Email: nareshkumar.php5@gmail.com | NSE FO Reg No: AP2988004271 |

Please note that the aforementioned Authorised Person (AP) has been found to be involved in activities such as providing stock recommendations and investment tips without obtaining the requisite registration from the Securities and Exchange Board of India (SEBI) to associated clients and the general public. This constitutes a violation of regulatory norms and our company policies. Consequently, we have terminated our association with the said AP. Any person dealing with the aforementioned AP henceforth shall do so at their own risk.

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** shall not be liable for any dealings with him.

In case of queries, investors are requested to inform **ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** at the email ID: grievances@aliceblueindia.com **WITHIN 07 DAYS** from the date of this notice.

**For Aliceblue financial Services Private Limited**
R. Saravanan
-Compliance Officer

Place: Bangalore
Date: 21.08.2025



**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ఉద్దేశ్యపూర్వక అమ్మకపు నోటీసు**

దిగువవారికి, రుణగ్రహీత/హామీదారుల యొక్క వివరములు: **1) రఘు రామ్ మట్ట తండ్రి కాశీ విశ్వనాథ రావ్ (రుణగ్రహీత),** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: కాంట్రాక్టర్, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, బేతుపల్లి, రామాలయం దగ్గర, గంగారాం, ఖమ్మం, పిన్ కోడ్: 507303, సెల్: 9490369287. **2) మట్ట లీలా రాణి భర్త రఘురామ్ (సహ-రుణగ్రహీత/హామీదారు),** వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, బేతుపల్లి, గంగారాం, సత్తుపల్లి, ఖమ్మం, పిన్ కోడ్: 507303, సెల్: 9505473707. **3) మట్ట రాజేశ్వరి భర్త కాశీ విశ్వనాథ రావ్ (సహ-రుణగ్రహీత/హామీదారు),** వయస్సు: 66 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, బేతుపల్లి, గంగారాం, ఖమ్మం, పిన్ కోడ్: 507303. **4) గాడిపర్తి వెంకటేశ్వర రావ్ తండ్రి నారాయణ (సహ-రుణగ్రహీత/హామీదారు),** వయస్సు: 52 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 9-119, ద్వారకాపురి కాలనీ, రోడ్ నెం. 8, అయ్యగారిపేట, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, పిన్ కోడ్: 507303, సెల్: 9949156649.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. STPLITF1903280004** కలిగిన **మట్ట లీలా రాణికి చెందిన ఆస్తి అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారికి రావలసిన బకాయి మొత్తం తేది: 14.04.2023 నాటికి రూ. 61,33,123/- (రూపాయలు అరవై ఒక్క లక్ష ముప్పై మూడు వేల నూట ఇరవై మూడు మాత్రమే)** లను నిర్ణీత సమయంలోగా తదుపరి వడ్డీ/ఖర్చులతో సహా చెల్లించవలసిందిగా కోరుతూ **14.04.2023**న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు. మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 14.06.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు.** సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తి యజమాని పేరు: దాక్యుమెంట్ నెం. 1190/2019త మట్ట లీలారాణి.** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మం॥, బేతుపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 197/ఎవితో కవర్‌చేయబడి 2420 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** గ్రామ పంచాయతీ రోడ్డు, **పడమర వైపు:** మట్ట రాజ రాజేశ్వరి స్థలం, **ఉత్తరం:** మణికాల వెంకటేశ్వర రావ్ స్థలం, **దక్షిణం వైపు:** మట్ట రాజ రాజేశ్వరి స్థలం.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 08.08.2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి దిక్సూచి

## చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు

### నివాళులర్పించిన శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల, ఆగస్టు 20(నినాదం):** మాజీ ప్రధాని స్వర్గీయ దివంగత నేత రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి దిక్సూచి అని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు.బుధవారం మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు గోపాల్ రెడ్డి పాండు యాదవ్ పడాల ప్రభాకర్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పడాల రాములు ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోర్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై-400051, టెలి: 022 4241 0400 , 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction, బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: గాంధీ చౌక్, ఖమ్మం-2, పిన్-507001. అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, ఇం.నెం. 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, వైరా రోడ్డు, ఖమ్మం-507001.

**అనుబంధము-4ఎ (రూల్ 8(5) & 8(6) & 9(1) నిబంధనలను చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తనఖాపెట్టబడినవి/చార్జ్ చేయబడినవి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తులను భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది. రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుంచి బకాయిలను రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను **"ఎక్కడైతే ఉన్నదో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎలాగైతే ఉన్నదో అలాగే"** ప్రాతిపదికన దిగువ పేర్కొన్న పట్టికలో చూపిన వివరాలకు అనుగుణంగా **22.09.2025** తేదీన **ఉ. 11.00** గం॥ల నుండి **సా. 05.00** గం॥ల వరకు ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును. రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) యొక్క వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క వివరణ మరియు తెలిసిన తాకట్టులు, స్వాధీనతారకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల తదితర వివరాలు దిగువ చూపబడినవి.

| రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల పేరు | 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం తేది & మొత్తం | స్వాధీనతా తేది & రకం | ఆస్తి వివరణ | ధరావత్తు (ఇఎండి) యొక్క వివరాలు | వేలం తేది & సమయం | సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| **1) శ్రీ హనుమాన్ సర్వీసెస్ స్టేషన్ దాని ప్రొప్రైటర్ వడిత్య వెంకటేశ్వర రావ్ తండ్రి వాచ్యా,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ స్టేషన్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 5-145, మెయిన్ రోడ్, పెనుబల్లి, వివిఎం బంజర్, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9848842457, **2) వడిత్య వెంకటేశ్వర రావ్ తండ్రి వాచ్యా,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ స్టేషన్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 5-145, మెయిన్ రోడ్, పెనుబల్లి, వివిఎం బంజర్, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9848842457, **3) జర్పాల నాగేశ్వర రావ్ తండ్రి దేవల,** వయస్సు: 55సంవత్సరాలు, వృత్తి: ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ హెచ్ డబ్ల్యు, నివాసం: ఇం.నెం. 1-8/ఎ, మెయిన్ రోడ్, పాత కరాయిగూడెం, కొత్త కరాయిగూడెం, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9959590189. | రుణ ఖాతా నెం. KHMMATF1610250001 లో **18.08.2023** నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ. 77,11,786/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై ఆరు మాత్రమే)** రుణ ఖాతా నెం. KHMMATF1610250001 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన తదుపరి వడ్డీ + చార్జీలు. డిమాండ్ నోటీసు తేది: **18.08.2025** | **18.02.2025** & భౌతిక స్వాధీనం<br>తెలిసినంతవరకు తాకట్టు రుణభారాలు: తెలియదు | రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం, సబ్ రిజిస్ట్రార్ సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మం॥, బయ్యన్నగూడెం రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 61/1/ఎఎలో 605.00 చ॥గ॥లు లేదా 505.85 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెంకటేశ్వర్ రావ్ యొక్క భూమి, పడమర: 12 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎం. అనిత యొక్క భూమి, దక్షిణం: సర్వే నెం. 242లోని వెంకటేశ్వర రావ్ అమ్మిన భూమి. | క్రింద పేర్కొన్న ఖాతా వివరాలకు RTGS/NEFT ద్వారా ఇఎండిని జమ చేయబడుతుంది. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: 6వ అంతస్తు, బిల్డింగ్ నెం. క్యూ2, ఆరంక్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోల్, నవి, ముంబయి-400710, ఖాతా నెం. **230010200005265,** IFSC కోడ్: **UTIB0000230.** | తేది: **22.09.2025** సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | ఎండి. ఇమామ్ పాష, సంప్రదించవలసిన నెం. **9849023122**<br>బి వెంకటేశ్వర్లు **9059447311**<br>కస్టమర్ కేర్ **022 -40081572**<br>ఆస్తి తనిఖీ తేది: **21.09.2025**న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |

రిజర్వు ధర మొత్తం రూ. 26,14,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పద్నాలుగు వేలు మాత్రమే)
ఇఎండి మొత్తం: రూ. 2,61,400/- (రూపాయలు రెండు లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందలు మాత్రమే)
బిడ్డు పెంపుదల రూ. 5,000/- మరియు సదరు గుణిజాలలో
ఇఎండి సమర్పించడానికి చివరి తేది: 21.09.2025, సమయం: ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30/15 రోజుల నోటీసు**

రుణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తాన్ని తేదీ వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు ఇ-వేలం తేదీకి ముందు అనగా **తేది. 22.09.2025** నాటి ఇ-వేలం ప్రక్రియలు ప్రారంభమయ్యే ముందు చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నాయి. లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవరీ చేయబడతాయి.

ఆసక్తి గల బిడ్డరుదారులు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ పొందడంలో సహాయం అవసరమైతే **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించు వ్యక్తి: శ్రీ గౌరవ్ సంబుధిరి, సంప్రదించు నెం.: ప్యాక్స్: +91.11.42414444** మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం కార్యాలయ వేళలు మరియు పని దినాలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, ఎండి ఇమామ్ పాషా, సంప్రదించు నెం. 984902312** వారిని సంప్రదించవచ్చును.

ఎటువంటి తదుపరి కారణాలు ఇవ్వకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: **(https://eauctions.Samil.in/home)** ద్వారా నిర్వహించబడుతుంది మరియు టెండర్ సమర్పణ ప్రదేశం/బిడ్ ఫారమ్/టెండర్ ఓపెన్ & వేలం పొందడానికి, దయచేసి **https://eauctions.Samil.in/home** వెబ్‌సైట్‌ను సందర్శించండి మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడండి.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశం: కొత్తగూడెం
తేది: 08.08.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ఉద్దేశించిన అమ్మకపు నోటీసు**

**దిగువవారికి: 1) శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్ దాని మేనేజింగ్ పార్ట్‌నర్, యరసాని శ్రీకాంత్ తండ్రి వాసుదేవ రెడ్డి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్, నివాసం: ఇం.నెం. 5-133, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9912102615. **2) యరసాని శ్రీకాంత్ తండ్రి వాసుదేవ రెడ్డి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్, నివాసం: ఇం.నెం. 5-133, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9912102615, 6300248261. **3) శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్ దాని మేనేజింగ్ పార్ట్‌నర్, చిత్తలూరి రోజ భర్త శ్రీకాంత్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ సెంటర్, నివాసం: ఇం.నెం. 1-95, నాయకన్‌గూడెం, కుసుమంచి (మం॥), ఖమ్మం, సెల్ నెం. 9603558131. **4) చిత్తలూరి రోజ భర్త శ్రీకాంత్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ ఉషోదయ పౌల్ట్రీ సెంటర్, నివాసం: ఇం.నెం. 1-95, నాయకన్‌గూడెం, కుసుమంచి (మం॥), ఖమ్మం, సెల్ నెం. 9603558131. **5) యరసాని వసుదేవ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం. 5-33, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9848557156. **6) మందాడి కృష్ణ రెడ్డి తండ్రి మందాడి అప్పి రెడ్డి,** వయస్సు: 60 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ నవ్య మిల్క్ సెంటర్, నివాసం: మందాడి, సర్పయ్యగూడెం, ఈశ్వరమాదారం, ఖమ్మం, సెల్ నెం. 9603240183.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలతో చదవబడు ప్రకారం బకాయి ఉన్న మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు వీలుగా **యరసాని శ్రీకాంత్ & చిత్తలూరి రోజ (రుణగ్రహీత/హామీదారు)**కు చెందిన **ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు.**

**రిఫరెన్స్: రుణ ఒప్పంద నెం. KHMAMTF2002290004.**

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) వారు "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో వీలనమై, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారు సి.పి. నెం. 69-76 ఆఫ్ 2022, తేది: 09.11.2022న జారీ చేసిన ఆదేశాల ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. దీని యొక్క వ్యవస్థాపన తేది: 30.11.2022 ప్రకారం "కార్పొరేట్ వ్యవహారల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం. **రిజిస్టర్డ్ కార్యాలయం:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, **అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:** 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్. 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 మరియు **జోనల్/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001** వారు దిగువ నోటీసు జారీ చేయుచున్నారు.

2) సెక్యూర్డ్ క్రెడిటార్ - **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **23.07.2022** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది మరియు 29.07.2022న పోస్ట్ చేయబడింది, **23.07.2022** నాటికి బకాయి మొత్తం **రూ. 32,30,840/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల నలభై మాత్రమే)** బకాయిలను, తదుపరి వడ్డీ/ఖర్చులను అందులో నిర్దేశించిన గడువులోపు తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతున్నాము. నిర్దేశించిన గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించకపోయిన కారణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 (4) క్రింద **27.10.2022**న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు మరియు తదనంతరం సదరు అధీకృత అధికారి **గౌరవనీయ సిజెఎం ఖమ్మం వారి ఎదుట సెక్షన్ 14(1) క్రింద క్రిమినల్ ఎంపి నెం. 13/2023తో** సదరు చట్టములోని సెక్షన్ 14 ప్రకారం కోర్టు వారి కార్యనిర్వాహక సహాయంతో **తేది: 26.10.2024**న భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనది.

3) సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత, మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు, దీని ఫలితంగా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా 30 రోజుల తర్వాత ఈ నోటీసు అందుకున్న తర్వాత/ఈ ప్రకటన ప్రచురణ తర్వాత, ఇ-వేలం అమ్మకం ప్రకటన ద్వారా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు దీనితో పాటుగా ఆస్తి యొక్క రిజర్వు ధర, సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఇ-వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

4) ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా, అమ్మకంపు నోటీసు ప్రమరించే తేదీకి ముందే చెల్లించమని మేము మిమ్మల్ని కోరుతున్నాము, అట్టి చెల్లించిన యెడల ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చును. **నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల ముందు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేసినట్లయితే,** పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించవలసిన **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప క్రింది సంతకందారుకు వేరే మార్గం ఉండదని దయచేసి గమనించగలరు.

**అమ్మకమునకు ఉద్దేశించిన ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6)కి అనుగుణంగా జారీ చేయడమైనది.**

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

ఖమ్మం జిల్లా, కుసుమంచి మం॥, నాయకన్‌గూడెం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద ఖాళీ స్థలంతో పాటు 2400 చ॥గ॥లు లేదా 2006 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి 1800 చ॥అ॥ల ఎసిసి షీట్ రూఫ్ ఫ్లింత్ ఏరియా నిర్మాణం కలిగిన ఎసిసి షీట్ రూఫ్ గృహము జిపి నెం. 2-147/7 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** నాయకన్‌గూడెం నుండి కోదాడ్‌కు వెళ్లే ఆర్ & బి రోడ్డు, **పడమర వైపు:** నిమ్మల నాగేశ్వర రావ్ ఖాళీ స్థలం, **ఉత్తరం వైపు:** దాత యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** దాత యొక్క ఖాళీ స్థలం.

తేది: 04.08.2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# గోదావరి ఉగ్రరూపం

**కాళేశ్వరం వద్ద మొదటి హెచ్చరిక జారీ**
**ములుగు రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక**
**అధికారులు అప్రమత్తం**
**గోదావరి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ, టిఎస్ దివాకర**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్/ ములుగు ప్రతినిధి ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం, ములుగు జిల్లా రామన్నగూడెం వద్ద గోదావరి నది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి కాళేశ్వరం వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించారు. సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం 12.220 మీటర్ల ఎత్తులో నది ప్రవాహం ప్రవహిస్తుంది. దీంతో కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు, ఇందుకోసం అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్యశాఖ ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నది పరవాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతోపాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలో అందించడానికి ఎన్డిఆర్ఎస్, ఎస్డిఆర్ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పరివేక్షించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన 9030632608 నెంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

**అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధం**

కాళేశ్వరం వద్ద నది ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గోదావరి నదిని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవల కోసం జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఏదేని అత్యవసర పరిస్థితులలో పోలీస్ కంట్రోల్ రూమ్ 100 కు డయల్ చేయాలని ఆయన తెలిపారు. ఎగువన ప్రాజెక్టుల నుండి వరద వస్తునందున గోదావరి తీర ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీసులు కట్టడి చేయాలని, ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్త చేయాలని ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి కాజువే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గేవరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**రామన్నగూడెం వద్ద రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ - ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర ఒక ప్రకటనలో బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరునాగారం మండలం రామన్నగూడెం లో 15.83 మీటర్స్ చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయిగూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలం లోని రెండు కుటుంబాల వారిని , ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించా రు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబా లకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యా లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక అధికారులు ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీచేయాలి

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**డోర్నకల్/కురవి/మరిపెడ, దంతాలపల్లి ఆగష్టు 20(నినాదం):** డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వరఎరువుల దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను,మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి,కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను,గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు.ఎరువుల రైతులతో మాట్లాడారు.ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు.యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే,అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన,శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యు) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను,తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల,శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు,రాజేశ్వరరావు,కృష్ణవేణి,అగ్రికల్చర్ ఏవో బోడ వీర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఓరియంటేషన్ కార్యక్రమం






ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆచార్య విజయ్ కుమార్

**హైదరాబాద్, హెచ్‌సీయూ (నినాదం న్యూస్):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సిఐఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ సంజయ్ సుబోద్, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంజు అధ్యక్షతన ఐ.ఎం.ఏ, ఐ.ఎస్.సి,ఐ. మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత కోర్సుల పీఠాధిపతులు, విభాగాధిపతులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐఎస్ డైరెక్టర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లోని కోర్సులకు సంబంధించిన వివరాలను, విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి వనరులను ఏవిధంగా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ నుండి ఆచార్య విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యార్థులకు మా ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని నూతనంగా వచ్చిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. చదువుల తల్లి అయినటువంటి ఈ విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్క విద్యార్థి ఉండాలని, మీ ప్రతి అడుగు మీ లక్ష్యం వైపే వేయాలని అన్నారు. మీరు ఎటువంటి గమ్యాన్ని అయితే నిర్దేశించుకొని ఇక్కడికి వచ్చారో ప్రతి ఒక్కరూ ఆ గమ్యానికి ముద్దాడాలని అన్నారు. సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ నాగరాజు మాట్లాడుతూ.. ఉన్నత విద్యను విశ్వవిద్యాలయంలో అభ్యసించడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేస్తూ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ప్రత్యేకం



**కల్వకుర్తి, ఆగష్టు 20 (నినాదం) :** సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతో మందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సేవలకు ప్రత్యేకం లయన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్థకత లభిస్తుందన్నారు. జూలూరి రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్,అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరి సత్యం, జూలూరి ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరి సాయిబాబు, నారాయణ రాజు తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# యూరియాను వ్యవసాయానికే వినియోగించాలి

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్**





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, సేల్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రైతులు భూమి ప్రకారమే ఎరువులు వాడాలని, అధిక వాడకం వల్ల నేలా సాంద్రత దెబ్బతింటుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ను ఆదేశించారు. యూరియా అమ్మకాలు జరిపే సమయంలో రైతుల ఉన్న భూమిని బట్టి యూరియా అమ్మకాలు చేయాలని సూచించారు. యూరియా అమ్మిన వెంటనే ఈ పాస్ మెషిన్‌లో అప్డేట్ చేయాలనీ , బిల్ బుక్స్ , స్టాక్ రెజిస్టర్స్ మైంటైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. రైతులకు రాయితీతో కూడిన ఒక బస్తా 265 రూపాయలకు చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి పూర్ణ చందర్ రెడ్డి,ఇతర వ్యవసాయ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మెన్ శివరామకృష్ణ, మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, వున్నం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ భూసేకరణ పూర్తిచేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఈఈ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్ లో రాజీవ్ చిత్రపటానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ..నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎం పి లు మల్లు రవి, చామాల కిరణ్ కుమార్, కడియం కావ్య, పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**మణుగూరు ఆగస్టు 20 (నినాదం):** ఐటి దిగజం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను మణుగూరు పట్టణంలో రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆ పార్టీ మహిళా కాంగ్రెస్ నేతలు కేకును కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు గురజాల గోపి మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగాన్ని పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీని అని అన్నారు. ఐటీ రంగం ద్వారా అనేకమంది విద్యార్థులకు యువకులకు ఉద్యోగాలు కల్పించిన బృహత్తర ప్రణాళికకు పునాదులు వేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన కుటుంబంలో జన్మించిన రాజీవ్ గాంధీ మహోన్నత వ్యక్తిని ఆయన అన్నారు. దేశ ప్రధానిగా ఉంటూ దేశంలో నిరుపేద బడుగు వర్గాల వారిని గిరిజనులను నిరుపేద కుటుంబాలకు ఐటి రంగం ద్వారా కొన్ని కోట్ల మందికి ఉపాధి కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు షబానా, కోరి శ్యామల, రెడ్డి బోయిన రేణుక, పార్వతి, దేరంగుల సుజాత, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి నూరుద్దీన్, ఎండి షరీఫ్, మోహన్ రెడ్డి, మధు, చారి తదితరులు పాల్గొన్నారు.

### రియల్ ఎస్టేట్ వ్యాపారాలపైనే

# కార్పొరేటర్ దృష్టి

**సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి విక్రమ్**




**ఖమ్మం, ఆగస్టు 20 (నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని 44 వ డివిజన్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, వ్యాపార రంగంపై డివిజన్ కార్పొరేటర్ దృష్టి పెట్టారని CPM పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. CPM పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 44 వ డివిజన్ డాల్ఫిన్ ల్యాబ్ , పాత CPM ఆఫీస్, బాలాజీ నగర్ ప్రాంతంలో టూ టౌన్ బృందం డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో తీవ్రంగా నిర్లక్ష్యం ధోరణి తో కార్పొరేటర్ వ్యవహార శైలి వుంది అని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షాలకు CPM పాత ఆఫీస్ ఏరియాలో మురుగు నీరు బయటకు వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే కనీసం సరియైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో కార్పొరేటర్ పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని ఆరోపించారు. 10 సంవత్సరాలుగా పదవి లో వుండి డాల్ఫిన్ ల్యాబ్ ఏరియాలో నూతన సైడ్ డ్రైనేజీ కూడా కట్టించ లేదని విమర్శించారు. బాలాజీ నగర్ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు వున్నాయి అని వాటి నుంచి వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ లో కలవకుండా తగిన ప్రణాళిక కార్పొరేటర్ చేయలేకపోయారు అని ఆరోపించారు. ఆనాటి కాలంలో అప్పుడు వున్న పరిస్థితిలో డ్రైనేజీ నిర్మాణం చేశారు అని, కానీ నేడు బాలాజీనగర్ పూర్తి స్థాయిలో అభి వృద్ధి చెందినా నూతన డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కార్పొరేటర్ దృష్టి పెట్టడం లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నాగరాజు, సూర్యం, వీర బాబు, భద్రం, సుభాష్, షఫీ, గుమ్మడి బిక్షం పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో శిశు సంజీవని ఎస్. ఎన్. సి. యు కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిశు సంజీవని సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువులు ఏ అనారోగ్య సమస్యలతో శిశు సంజీవనిలో చేరుతున్నారు, రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. పుట్టిన చిన్నారులకు వెంటనే టీకాకరణ చేయాలని చిన్నపిల్లల వైద్య నిపుణులకు సూచించారు.శిశు సంజీవనీలో తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టిన చిన్నారులకు, పసిరికలు తదితర అనారోగ్య సమస్యలకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని. అచ్చంపేట. పరిసరప్రాంతాల ప్రజలు శిశు సంజీవిని సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నడింపల్లి, చందాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. పల్లె దవఖాన డాక్టర్లు ప్రతిరోజు ఓపి సేవలు అందించాలని, క్రమం తప్పకుండా అధిక రక్తపోటు, మధుమేహ రోగులను పరీక్షించి క్రమం తప్పకుండా మందులు వాడేటట్లు, ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించే విధంగా ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. సీజనల్ అంటు వ్యాధుల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డి ఎం హెచ్ ఓ వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. గర్భవతుల, చిన్నారుల టీకా కరణ రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. మన్న నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వాక్సిన్ మందుల నిల్వలను మరియు గర్భవతుల ఈ డి డి (కాన్పు అయ్యిన తేది) చార్ట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శిశు సంజీవని పీడియాట్రీషియన్స్ డాక్టర్ ప్రశాంత్, సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, మన్ననూర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గౌతం డి వి ఎల్ ఎం కుమార్, ఫార్మసీ అధికారి భగత్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ప్రమాదస్థాయికి చేరిన గోదావరి వరద



**మణుగూరు ఆగస్టు 20 (నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఎగుప్రాంతాల వరద వలన గంటకు అడుగు చొప్పున పెరుగుతూ మొదటి ప్రమాద స్థాయికి దాటి ప్రవహిస్తుంది. మధ్యాహ్నం రెండు గంటల కు గోదావరి వరద 45 అడుగులకు చేరింది. అంటే మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు ఉండగా 45 అడుగులు దాటుతూ రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. రెండో ప్రమాద హెచ్చరిక 48 అడుగులు ఉండగా, మూడో ప్రమాద హెచ్చరిక 53 అడుగులుగా కేంద్ర జల విభాగం నిర్ణయించింది. ప్రస్తుతం 45 అడుగుల్లో ప్రవహిస్తూ గంటకు పెరుగుతూ ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతం నుంచి ఎనిమిది కిసక్కుల నీరు వస్తుమొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటి ప్రవహిస్తుండగా దిగువుకు 9. 32. 28 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక దాడి గోదావరి నది ప్రమాద భరితంగా ప్రవహించడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం చేశారు. ముంపు గ్రామాలను ప్రజలను ఖాళీ చేయించి పునరవస కేంద్రాలకు తరలిస్తున్నారు. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం అమ్మగారి పెల్లి అమీర్ద మణుగూరు మండలం కమలాపురం రాయి గూడెం తదితర ప్రాంతాల్లో ముంపు గ్రామాలను కాలి చూపిస్తున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అధికారులు ముందే పునరాగం కేంద్రానికి తరలించడంతో ముంపు తప్పినట్లేనని తెలుస్తుంది.

# ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**పలు దుకాణాలపై కేసులు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** యూరియా అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే ఇతర ఎరువులు, పురుగుల మందుడబ్బాలు కొనుగోలు చేయాలని రైతులకు షరతులు పెడుతున్నారని, ఆలా షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారాని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నేలకొండపల్లి, చింతకాని, రఘునాథపాలెం, సత్తుపల్లి మండలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిసారు. రైతులకు యూరియాతో పాటు ఇతర బయోస్టిమ్యులెంట్ ట్యాగ్ చేసి యూరియాను అమ్ముతున్నట్లుగా గుర్తించారని వారు తెలిపారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని అవసరం లేకున్నా యూరియాతో పాటు ఇతర ఎరువులు, పురుగు మందు డబ్బలు బలవంతంగా అంటగట్టి, వ్యాపార లాభాల కోసం రైతులకు ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. రైతులు సైతం యూరియా కొనుగోలు సమయంలో దుకాణదారులు ఏమైనా షరతులు పెడితే స్థానిక పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత రహదారులను మరమ్మతులు చేయాలి

**చర్ల తిరుమలాపూర్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 20 (నినాదం):** బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చర్ల తిరుమలాపూర్ రోడ్డుపై నిలిచిన వరద నీటిని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ఉయ్యాలవాడ నుండి చెర్ల తిరుమలాపూర్ వెళ్లే రోడ్డు మీదకు వరద నీరు చేయడంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని విద్యార్థులు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని. పలువురు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినట్లు, సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షాల కారణంగా రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చర్ల తిరుమలాపూర్ వెళ్లే రహదారి పైన ఉన్న లో లెవెల్ కంటైనర్ కు ఇరువైపులా కోతకు గురైన రహదారిని పరిశీలించి పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల జిల్లాలో భారీ వర్షం కురిసినందున వాగులు, ఒర్రెలు ఉత్పతంగా ప్రవహిస్తున్నాయని, ఎవరు దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. వ్యవసాయదారులు చేనులలో, విద్యార్థులు ముంపుకు గురైన ప్రదేశానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన జీవనానికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో వాగులు, కాజ్ వే ల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బందితో పహారా ఏర్పాటుచేసి అటువైపుగా ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల వారిని రక్షించడానికి ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయని, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని గుర్తించి వారికి పునరావాసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి విజయ్, నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతీ ఆసుపత్రికి రిజిస్ట్రేషన్‌తో పాటు ఫైర్ సేఫ్టీ తప్పనిసరి**



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం):** ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు.ప్రతీ ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉండాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని వారు కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరోపేరు.. గుత్తా



**ఖమ్మం, ఆగస్టు 20(నినాదం):** గత 8 సంవత్సరాలుగా చిమ్మపూడిలో సమాజ సేవ చేస్తూ గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించడం జరుగుతుంది. అలాగే ఈమధ్య స్వర్గస్తులైన పావురాల శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీలు బియ్యాన్ని అందించినఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాదె.వెంకటరెడ్డి, పావురాల వెంకన్న, సూరంశెట్టి. ఉపేందర్, పావురాల. భద్రయ్య . కొలిపాక. బిక్షం గ్రామ మాజీ వార్డ్ నెంబర్ పోతురాజు. రమేష్ పావురాల శ్రీను కుటుంబ సభ్యులు పాల్గొనటం జరిగింది.. ఎప్పటినుంచో పెద్ద ఎత్తున చిమ్మపూడి గ్రామంలో సేవలు చేస్తున్న గుత్తా సేవలను గ్రామ ప్రజలు అభినందించారు.

# బంగారు సాయిలుకు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 20 (నినాదం) :** జిల్లా వాసి, సామాజిక సేవా కార్యకర్త బంగారు సాయిలు కు అమెరికా దేశానికి చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోలోసా వారు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డును బహుకరించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు సాయిలు మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి టోలోసా యూనివర్సిటీ వారు అంబేద్కర్ పేరిట ఉన్న అంతర్జాతీయ అవార్డును అందించడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యతలు పెరిగాయన్నారు. జిజి కాలేజీలో ఎన్ఎస్-ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి నేటి వరకు తాను చేసిన సేవల పేపర్ కటింగ్ లను యూనివర్సిటీ ఆఫ్ టోలోసా కు పంపడంతో తనకు ఈ గుర్తింపు లభించింది అన్నారు. జిల్లాలో ఈ అవార్డు సాధించిన వ్యక్తిని తాను ఒక్కడినేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోనేరు సాయికుమార్, అశోక్, షేక్ హుస్సేన్, పింకీ, కేశ్ పల్లి రవి, సక్కి ప్రభంజన్ పాల్గొన్నారు.

# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

**జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు**

**రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్**

**రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు**



**అమరావతి,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ):** రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహనీయుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలిసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్ టాటా నిరంతరం తపించే వారని అన్నారు. సమాజహితం ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదించాలని చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటర్‌ప్రెన్యూర్ రావాలనేది నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సక్రమ విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద పెరుగుదలని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాలు సాధించే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకు నుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ అభివృద్ధి హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని... విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకితమిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడి దారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్ టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

**PUBLIC NOTICE**

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD.**

Member of National Stock Exchange (NSE) TM Code: 90112, Bombay Stock Exchange Ltd (BSE) TM Code: 6670, Multi Commodity Exchange of India Limited (MCX) TM Code: 56710, with SEBI Reg No: INZ000156038.

This is to inform you that we have initiated the process of Disciplinary Action of our below-mentioned Authorised Person (AP).

| Name of the Authorised Person | Trade Name of the AP | Pan No. | Address of AP | AP Registration No. |
| --- | --- | --- | --- | --- |
| Malleswar Mutam | Malleswar Mutam | GOQPM2463P | 1-26 Gouda Bazar Chatrai Mandalam Somavaram Krishna Andhra Pradesh - 521213 Mobile No: 9345663687 Email: optionmate.alice@gmail.com | NSE FO Reg No: AP2988013651 |

Please note that the aforementioned Authorised Person (AP) has been found to be involved in activities such as providing advisory calls, investment tips without obtaining the requisite registration from the Securities and Exchange Board of India (SEBI) to associated clients and the general public. This constitutes a violation of regulatory norms and our company policies. Consequently, we have terminated our association with the said AP. Any person dealing with the aforementioned AP henceforth shall do so at their own risk.

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** shall not be liable for any dealings with him.

In case of queries, investors are requested to inform **ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** at the email ID: grievances@aliceblueindia.com **WITHIN 07 DAYS** from the date of this notice.

**For Aliceblue financial Services Private Limited**
R. Saravanan
-Compliance Officer

Place: Bangalore
Date: 21.08.2025

## పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

**ఏపి దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు**

**సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్**

**అమరావతి,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ):** నూతన క్రిమినల్ చట్టాల అమలులో ఏపి దేశానికే రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్, డిజిపిలను కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతంలో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఐ.పి.సి),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రిమినల్ చట్టాలు క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్లు,ఫోరెన్సిక్ లేబొరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరెన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్లు, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాలు,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -టైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటరింగ్ ఆఫ్ ఆర్డర్స్ -క్రైమ్-సీన్ వీడియోగ్రఫీ, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీకరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రొవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలు సిటిజన్లకు ఇంటిగ్రేషన్, ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఏపి పోలీసులు చేపట్టిన ఏపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,ఇక్కడ యాప్ వంటి వినూత్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలెక్టర్లు, ఎస్‌పి డివిజన్, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్లు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్లశాఖ డిజి అంజని కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి,జైళ్లశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలకు పురస్కారాలు

**ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు**

విజయవాడ,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ): స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశు సంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమములో సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు, అదనపు సంచాలకులు, ఆరోగ్య విభాగం, అదనపు సంచాలకులు, ప్రణాళిక విభాగం, సంచాలకులవారి కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది, పురస్కార గ్రహీతలు, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పశుపోషకులందరుకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని, వారు ఆర్థిక అభివృద్ధి సాదించి, మన శాఖ ద్వారా మన రాష్ట్రము మరింత ఆర్థిక అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశు పోషకుల ఉన్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మారుమూల ప్రాంతాలలో ఉన్న పశుపోషకులకుసైతం అందే విధంగా చూడాలని కోరారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆశయాలు, ఆకాంక్షలు మరియు స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యోన్ముఖులు కావాలని సిబ్బందికి దిశ నిర్దేశర గావించారు. ముఖ్యంగా పశూత్పత్తులైన పాలు, గ్రుడ్లు మాంస ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఆకాక్షించారు. విశిష్ట సేవలను అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రోత్సాహకంగా ఈ పురస్కారాలను అందించడం జరిగినదని తెలియజేసారు. కార్యక్రమంలో గౌరవ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధప్రదేశ్ వారు వివిధ హోదాలలో ఉన్న 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని జ్ఞాపిక మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు 1, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు 3, ఉప సంచాలకులు - 5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 కార్యాలయ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణా ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 ఇతరములు - 11 మంది పురస్కారాలు అందుకున్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
| --- | --- | --- | --- |
| 1 | 1. శ్రీ బంగి పుల్లప్ప తండ్రి బి. నాగన్న ....రుణగ్రహీత, 2. శ్రీమతి బంగి పద్మావతి భర్త బంగి పుల్లప్ప ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 28-168, బోయ వీధి, ఓల్డ్ టౌన్, అనంతపూర్ టౌన్ & జిల్లా - 515001. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000038 & రూ. 9,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,00,864/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి అనంతపురం మున్సిపాలిటీ మరియు అనంతపురం పట్టణం & జిల్లా, పాత వార్డ్ నెం. 9, కొత్త వార్డ్ నెం. 21, ప్రస్తుత వార్డ్ నెం. 28, టిఎస్.వై.నెం. 1077 పైకి, 37.77 చ॥గ॥ల విస్తీర్ణములోని డి.నెం. 157, అసెస్‌మెంట్ నెం. 28121, ఆస్తి పన్ను మరియు స్వాధీన ధృవీకరణ పత్రంగా డి.నెం. 28-168 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగులు రాస్తా, దక్షిణం: సుంకమ్మ ఇల్లు, తూర్పు: సుబ్బన్న ఇల్లు, పడమర: బి-షెడ్యూల్ ఆస్తి లోని ఓబులేసు ఇల్లు, తూర్పు - పడమర 8 అడుగులు లేదా 2.42 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 42.5 అడుగులు లేదా 12.89 మీటర్లు 37.77 చ॥గ॥లు ఆర్‌సిసి డాబా ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ గోపు సాయి ప్రతాప్ రెడ్డి తండ్రి జి. నారాయణ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి గోపు శ్రీదేవి కేరాఫ్ జి. సాయి ప్రతాప్ రెడ్డి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-237 ఎ, ముత్తాల, గొరిదిండ్ల, ఆత్మకూరు (మం॥), అనంతపూర్ జిల్లా - 515751. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000070 & రూ. 7,50,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,17,794/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి అనంతపురం మున్సిపాలిటీ మరియు అనంతపురం రూరల్ & గొరిదిండ్ల గ్రామ పోలం గ్రామం మరియు పంచాయతీ అనంతపురం జిల్లా బాబు వివరాలు పొలాల్లో సర్వే నెం. ఎ.సిహెచ్.ఎస్ సర్కారు ఖుష్కి 150/1బి, 0.02.2 7 పైకి 0.009 యావదాస్తి. ఉత్తరం: రాస్తా, దక్షిణం: వి. నాగరాజు ఇల్లు, తూర్పు: గోపు పోతి రెడ్డి ఇల్లు, పడమర: వి. లక్ష్మీ దేవి స్థలం, తూర్పు - పడమర 12 అడుగులు లేదా 3.65 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 82 అడుగులు లేదా 25 మీటర్లు, విస్తీర్ణం 109.33 చ॥గ॥లు. | | |
| 3 | 1. శ్రీ కురుమంచి హుస్సేన్ బాష తండ్రి కె. దస్తగిరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి కురుమంచి భాను బి కేరాఫ్ కె. హుస్సేన్ బాష ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: గొంతువారిపల్లి, కాశినాయన మం॥, కడప జిల్లా - 516217. రుణ దరఖాస్తు నెం. AP/CDP/CUDP/A000000067 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 10,10,961/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: వైఎస్ఆర్ కడప జిల్లా, బద్వేల్ సబ్ జిల్లా, శ్రీ అవధూత కాశినాయన మం॥, గొంటువారిపల్లి గ్రా॥ మరియు పంచాయతీ, వార్డు నెం. 1 వద్ద సర్వే నెం. 29/2లో ఉన్న ఎ. 0.02 సెంట్లు మరియు 09 చ॥ లింకుల విస్తీర్ణములోని సెక్యూరిటీగా అందించబడిన ఆస్తి ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలంలోని డి.నెం. 1/63, అసెస్‌మెంట్ నెం. 63 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఆర్. బాలనరసింహులు స్థలం, తూర్పు: ఉమ్మడి గోడ మరియు కె. పీరయ్య ఇల్లు, పడమర: వి. హుస్సేనయ్య స్థలం. మొత్తం విస్తీర్ణం 101.33 చ॥గ॥లు. | | |
| 4 | 1. శ్రీ పనబాక శ్రీ హరి కృష్ణ తండ్రి పి. మురళి ....రుణగ్రహీత, 2. శ్రీమతి తియ్యబండి వెంకట చరణ్య కుమారి తండ్రి నాగరాజచారి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: హౌస్‌తోట, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా - 524305. రుణ దరఖాస్తు నెం. AP/NPT/NAID/A000000038 & రూ. 5,01,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 5,06,740/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోట మం॥, నెల్లూరు కొత్తపాలెం గ్రామ పంచాయతీ, కొత్తపాలెం రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 248/2లో ఉన్న అంకణాలు లేదా 96చ॥గ॥ల విస్తీర్ణం యొక్క ఖాళీ స్థలంలోని అసెస్‌మెంట్ నెం. 372లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ యెస్దాని ఇల్లు, దక్షిణం: షేక్ షకీరా ఖాళీ స్థలం, తూర్పు: గూడూరు రవీంద్ర రెడ్డి ఇల్లు, పడమర: రోడ్డు. ఈ సరిహద్దుల్లో 12 అంకణాలు లేదా 96 చ॥గ॥ల స్థలం, 432 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ హౌస్ మరియు 36 అడుగుల ఎ.సి.సి. షీట్లు, ఈ ఇంటికి బాత్ రూమ్, స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, వైరింగ్. మరుగుదొడ్డి, బాత్రూమ్, మొదలైనవి, అన్ని సౌలభ్య హక్కులతో సహా మరియు దానికి అనుబంధంగా. | | |
| 5 | 1. శ్రీ రామదాసు గారి బాల నరసింహులు తండ్రి ఆర్. పుల్లయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి రామదాసు గారి లక్ష్మి భర్త ఆర్. బాల నరసింహులు ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 7-100, రామస్వామి గుడి వీధి, నార్పాల, అనంతపూర్ జిల్లా - 515425. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000029 & రూ. 8,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,57,338/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, సింగనమల ఉప జిల్లా, నార్పల గ్రామం మరియు మండల భూములు, పంచాయతీ ఏరియా, 7వ వార్డు, సర్వే నెం. 144/1ఎలో ఉన్న తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు లేదా 3.96 మీటర్ల స్థలంలోని డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950 స్థలం ఆర్‌సిసి డాబాతో 41.88 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తలారి శ్రీరాములు ఇల్లు, దక్షిణం: చాకల పుల్లమ్మ ఇల్లు, తూర్పు: శాతగిరి ఇల్లు, పడమర: రాస్తా. ఈ సరిహద్దులలో తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8. మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు, లేదా 3.96 మీటర్ల స్థలం డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950 స్థలంలోని ఆర్‌సిసి డాబా ఇల్లు 41.88 చ॥గ॥ల విస్తీర్ణము అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధ హక్కులు ఉంటాయి. | | |
| 6 | 1. శ్రీ బోయ బాల మద్దిలేటి తండ్రి బి. చిన్నమద్ది ....రుణగ్రహీత, 2. శ్రీమతి బి. కళావతి కేరాఫ్ బి. మద్దిలేటి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ బోయ చిన్న మద్దిలేటి తండ్రి బి. పెద్ద మద్దిలేటి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 3-82బి, గోరంట్ల, కొడుమూర్ మం॥, కర్నూలు జిల్లా - 518468. రుణ దరఖాస్తు నెం. AP/KUR/DHNE/A000000027 & రూ. 10,65,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 10,40,703/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్ఆర్‌ఓ మరియు ఆర్‌ఓ కర్నూలు, కొడుమూర్ మం॥, గోరంట్ల గ్రా॥లో ఉన్న సర్వే నెం. 283/బి1/ఎలోని ఎ. 0.09 సెంట్ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-82 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నరసింహయ్య వామిడిదొడ్డి, దక్షిణం: బొగ్గు శివమ్మ వామిడిదొడ్డి, తూర్పు: రోడ్డు, పడమర: హనుమంతు మరియు పెద్ద తిరుపాలు గార్ల వామిడిదొడ్డి. | | |
| 7 | 1. శ్రీ కొసురు మాధవ తండ్రి భక్షరయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి కొసురు హేమలత భర్త కె. మాధవ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 10-59, శివాలయ వీధి, కాల్యకగొల్లు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా - 524305. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000161 & రూ. 7,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 6,62,456/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కలయకగొల్లు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 130 లో ఉన్న అసెస్‌మెంట్ నెం: 381, 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల ఖాళీ స్థలంలోని 720 చ॥అ॥లు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శెట్టిపల్లి రవీంద్ర ఇంటి స్థలం, దక్షిణం: పుట్టు మురళి ఇంటి స్థలం, తూర్పు: ముగ్గ సుబ్బయ్య స్థలం, పడమర: రాజా వీధి. | | |
| 8 | 1. శ్రీమతి కంచి ప్రసన్న భర్త కె. సుందర్ రాజ ....రుణగ్రహీత, 2. శ్రీమతి కంచి ప్రవీపవల్లిక తండ్రి కె. సుందర్ రాజ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ కంచి సుందర్ రాజ తండ్రి కె. శ్రీనివాసులు ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 301, 3వ అంతస్తు, రవీంద్రనగర్, కొండాయపాలెం గేట్, లలితా ఫ్యాన్సీ దగ్గర, నెల్లూరు - 524004. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000332 & రూ. 9,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,60,003/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లర్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూర్ మం॥, దాగదర్తి గ్రామ పంచాయతీ మరియు గ్రా॥, సర్వే నెం. 311-1, అసెస్‌మెంట్ నెం. 348లోని స్థలం మరియు ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బల్ల మల్లికార్జున ఇల్లు, దక్షిణం: షేక్ బబులు స్థలం, తూర్పు: జడపల్లి సీనయ్య ఇల్లు, పడమర: వీధి, వీటిలో 30 అంకణాలు లేదా 240 చ॥గ॥ల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 10 అంకణాలు లేదా 720 చ॥అ॥లు లేదా ఆర్.సి.సి. రూఫ్ ఇల్లు, 1 అంకణం లేదా 72 చ॥అ॥ల ఆర్.సి.సి. లాట్రిన్ మరియు బాత్రూమ్, స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 9 | 1. శ్రీ ఎం. మునస్వామి తండ్రి ఎం. బాలయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎం. అనసూయ భర్త ఎం. మునస్వామి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 5-32, పిల్లారి కుప్పం (గ్రా॥), శ్రీరంగరాజ్‌పురం, చిత్తూరు జిల్లా - 517167. రుణ దరఖాస్తు నెం. AP/CTR/CHTR/A000000045 & రూ. 8,00,000/- . | 03-07-2025 | 07/07/2025 రూ. 6,57,020/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నాగారం సబ్ జిల్లా, ఎస్.ఆర్. పురం మం॥, పిల్లరికుప్పం గ్రామపంచాయతీ ఏరియా, పిల్లరికుప్పం గ్రా॥లో ఉన్న సర్వే నెం. 74/2లో 166.67 చ॥గ॥లు స్థలంలోని ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బాలయ్య ఆస్తి, దక్షిణం: ఎం. మునస్వామి ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: బాలయ్య ఆస్తి. | | |
| 10 | 1. శ్రీ ఎం. షబ్బీర్ హుసేన్ తండ్రి ఎస్. జహంగీర్ ....రుణగ్రహీత, 2. ఎస్.పి. సహానబి భర్త ఎం. షబ్బీర్ హుసేన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 6-57, మీరసాహెబ్ పాలెం, కె.వి.ఆర్. పురం, చిత్తూరు జిల్లా - 5175903. 3. శ్రీమతి ఎ.ఎస్.పి. జైనబి తండ్రి ఫక్రుద్దీన్ ...సహ-రుణగ్రహీత, 4. శ్రీ ఎస్.పి. ఫ్రకృద్దీన్ తండ్రి ఎస్.పి. జైనులాబ్ దీన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. డి.నెం. 6-44, మీరాసాహెబ్ పాలెం, కె.వి.ఆర్. పురం, చిత్తూరు జిల్లా - 517590. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000173. & రూ. 5,50,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 5,51,462/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి ఉప జిల్లా మరియు మం॥, నెం: 90, వెరకవేరిరాజపురం, మీరాసాయిబుపాలెం గ్రా॥, సర్వే నివేదిక ప్రకారం తేదీ: 20-12-2023, గ్రామ సర్వేయర్ జిఆర్-2 జారీ చేసారు, వి.ఆర్.కె. పురం సెక్రటేరియట్ నగరి మం॥ ఈ స్థలం వెరకవేరిరాజపురం గ్రామ ఖాతాలలోని సర్వే నెం: 17/7, నివాస ప్రాంతం తూర్పు-పడమర వీధిలోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.పి. గౌస్ ఇల్లు మరియు స్థలం, దక్షిణం: తూర్పు-పడమర వీధి, తూర్పు: ఎస్.పి. గౌస్ సాయిబు ఇల్లు మరియు స్థలం, పడమర: టి. జుమ్మా, టి. హుస్సేన్, టి. సుల్తాన్ ల యొక్క స్థలం, తూర్పు-పడమర మధ్య కొలతలు: 20 1/4 అడుగులు, లేదా 6.17 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 70 1/2 అడుగులు లేదా 21.50 మీటర్లు, 159 చ॥గ॥లు లేదా 133.56 మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. | | |
| 11 | 1. శ్రీమతి పుత్త ప్రభావతి భర్త పి. మునిశంకర్ ....రుణగ్రహీత, 2. శ్రీ పి. మునిశంకర్ తండ్రి పి. మునికృష్ణయ్య ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 4-12, మంబేడు, వెదురుకుప్పం, చిత్తూరు జిల్లా - 517589. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000046 & రూ. 8,54,600/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,27,743/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నాగారం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వెదురుకుప్పం మం॥, మంబేడు పంచాయతీ ఏరియా, దిగువ గిరిదోన ఎ.ఎ. డబ్ల్యు గ్రా॥, సర్వే నెం. 242/11బిలోని డోర్ నెం. 4-12, అసెస్‌మెంట్ నెం. 203, తూర్పు-పడమర 45.5 అడుగులు లేదా 13.868 మీటర్ల విస్తీర్ణము, ఉత్తరం-దక్షిణం 41.5 అడుగులు లేదా 12.649 మీటర్ల విస్తీర్ణము, 209.80 చ॥గ॥ల స్థలంలోని సగం పూర్తైన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: బి. వెంకట ముని కి చెందిన ఆస్తి, తూర్పు: పి. చిన్న గురువయ్య కు చెందిన ఇల్లు, పడమర: గుట్ట. వీటిలో 209.80 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. డాబా గృహము, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో 930.41 చ॥అ॥ల విస్తీర్ణము మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 12 | 1. శ్రీమతి సయ్యద్ ఫాతిమ బి భర్త సయ్యద్ మగ్బుల్ ....రుణగ్రహీత, 2. శ్రీ సయ్యద్ మగ్బుల్ తండ్రి మగ్బుల్ బాష ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 10-59, బీరంఖాన్ గారి వీధి, వెల్దోడు, కర్నూలు జిల్లా - 518533. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000649 & రూ. 6,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 5,59,933/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:ఎస్.ఆర్.ఓ. మరియు ఆర్.ఓ. కర్నూలు, కర్నూలు జిల్లా, వెల్దోడు మం॥, వెల్దోడు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, బ్లాక్ నెం. 10, సర్వే నెం. 406/1 వద్ద ఉన్న 51.45 చ॥గ॥లలోని 393.1125 చ॥అ॥ల ఆర్‌సిసి ఇం.నెం. 10-57 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కె. భాసు భవనము, దక్షిణం: రాస్తా, తూర్పు: బి. సలాం ఖాన్ ఇల్లు, పడమర: రాస్తా. | | |
| 13 | 1. శ్రీ సంగ హరి ప్రసాద్ తండ్రి ఎస్. గంగ్ ....రుణగ్రహీత, 2. శ్రీ సంగ గంగయ్య తండ్రి ఎస్. వెంకటయ్య ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ సంగ రవణమ్మ భర్త ఎస్. గంగయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 2-31, కొండాపురం, కాకటూర్ నేకునంపురం, ప్రకాశం జిల్లా - 523113. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000329 & రూ. 8,00,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 7,51,227/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్‌డి మరియు కందుకూర్ ఎస్‌డి, వాలేటివారిపాలెం మం॥, కాకుటూరు గ్రా॥ పంచాయతీ, కాకుటూరు గ్రామకంఠం, కొండాపురం గ్రా॥, సర్వే నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నక్కా మాలకొండయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, దక్షిణం: సంగ రామయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, తూర్పు: శ్రీరాములు దేవాలయ స్థలం - ఈ వైపు 33 అడుగులు, పడమర: గ్రామపంచాయత్ సిమెంట్ రోడ్డు - ఈ వైపు 33 అడుగులు. ఈ సరిహద్దుల్లో 2178 చ॥అ॥లు లేదా 242 చ॥గ॥ల స్థలంతో పాటు అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 14 | 1. శ్రీ షేక్ నయాబ్ రసూల్ తండ్రి ఎస్. అహ్మద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ ఆశ భర్త ఎస్. అహ్మద్ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి షేక్ రుక్షానా కేరాఫ్ షేక్ నయాబ్ రసూల్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 3-185ఎ, పెద్దపావని, ముత్యాలపాడు, లింగసముద్రం మం॥, ప్రకాశం జిల్లా - 523115. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000558 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,83,895/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, లింగసముద్రం రెవెన్యూ మం॥, ముత్యాలపాడు గ్రా॥ మజర, పెద్దపావని గ్రామ పంచాయతీ, ముత్యాలపాడు గ్రా॥, సర్వే నెం. 409-1లో ఉన్న భూమి ఎ. 15.48 సెంట్లలలో 256 చ॥గ॥ల భూమి విస్తీర్ణములోని ఆర్.సి.సి. స్లాబ్ ఇంటి డోర్ నెం. 3-55 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పటాన్ సిరాజ్ ఇల్లు - ఈ దిశలో పరిమాణం - 36'-06", దక్షిణం: షేక్ నయాబ్ ఇల్లు - ఈ దిశలో పరిమాణం - 36'-06", తూర్పు: బజార్ ఈ దిశలో పరిమాణం - 63'-00", పడమర: షేక్ సుబానీ ఇల్లు - ఈ దిశలో పరిమాణం 63'-00". వీటిలో 32 అంకణాలు లేదా 256 చ॥గ॥లు, లేదా 215.04 చ॥మీ॥ల స్థలంలో 374 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ ఇంటి అసెస్‌మెంట్ నెం. 475, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, హెచ్.ఎస్.సి. నెం. 4513217001927 మొదలైనవి, మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 15 | 1. శ్రీ షేక్ మస్తాన్ తండ్రి ఎస్. అక్తర్ బాష ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ అయేషా భర్త షేక్ మస్తాన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 22-344/1, పీర్ జాతిపేట, వెంకటగిరి, నెల్లూరు జిల్లా - 524132. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000288 & రూ. 18,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 16,06,083/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రార్ జిల్లా, వెంకటగిరి టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం. 279, పీర్జాదిపేట, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1127009727, డోర్ నెం. 22/321లోని రూఫ్ ఇల్లు, ఎ.సి.సి. షీట్ ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కడప ఆనందం ఖాళీ స్థలం, దక్షిణం: ఇంటి గోడ మరియు అమ్ముబేగం ఖాళీ స్థలం, తూర్పు: కేతనగిరి రామయ్య స్థలం మరియు ఇతరులు, మంగళపురి వెంకటేశ్వర్లు ఇల్లు, పడమర: వీధి. | | |
| 16 | 1. శ్రీ తన్నీరు ప్రసాద్ తండ్రి టి. లక్ష్మయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి తన్నీరు శ్రావణి భర్త తన్నీరు ప్రసాద్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-173, సుందర్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా - 523101. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000400 & రూ. 10,98,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 11,09,613/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ ఎస్‌డి, సింగరాయకొండ రెవెన్యూ మం॥, సింగరాయకొండ గ్రామ పంచాయతీ, వార్డు నెం. 1, సుందర్ నగర్ ఏరియా, సోమరాజుపల్లి గ్రా॥, సర్వే నెం. 600/1లో ఉన్న ఎ. 3.13 సెంట్లు, డోర్ నెం: 1-173, అసెస్‌మెంట్ నెం: 274, స్థలం మరియు ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ద్రోణాదుల సుబాషిని ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, దక్షిణం: తన్నీరు రామలక్ష్మి ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, తూర్పు: పంచాయతీ రోడ్డు - ఈ వైపు 52 అడుగులు, పడమర: బత్తుల సుప్రజా రెడ్డి యొక్క స్థలం - ఈ వైపు 52 అడుగులు. ఈ సరిహద్దులలో 210 చ॥గ॥లు లేదా 176.40 చ॥మీ॥ల స్థలంలో 899 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులు. | | |
| 17 | 1. శ్రీమతి టి.ఆర్. విజయ భర్త టి.ఆర్. శివలింగం ....రుణగ్రహీత, 2. శ్రీ టి.ఆర్. శివలింగం తండ్రి టి.జి. రాగేంద్రన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: శ్రీరాములు గుడి వీధి, కరకంటపురం, నగరి, చిత్తూరు జిల్లా - 517592. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000389 & రూ. 7,00,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 7,13,178/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము మరియు నగరి మం॥, నెం. 84 సత్రవాడ గ్రా॥, కరకంతపురం గ్రా॥ మున్సిపల్ డి.నెం. 7-1-213లోని దళితవాడ, గ్రామ కంఠం సర్వే నెం. 242లోని అసెస్‌మెంట్ నెం. 118004554, ఆర్‌సిసితో నిర్మించబడిన మోల్డింగ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తూర్పు వైపు వీధి, దక్షిణం: సోమసుందరం మోదలియార్ భూమి, తూర్పు: టి.సి. దేశయ్య స్లాబ్ ఇల్లు, పడమర: అమావసయ్య స్లాబ్ ఇల్లు. ఈ సరిహద్దుల్లో 1834 చ॥అ॥లు లేదా 203.77 చ॥గ॥ల విస్తీర్ణంలో 170.23 చ॥గ॥ల స్థలంలోని 434 చ॥అ॥ల విస్తీర్ణంలో ఆర్.సి.సి మోల్డింగ్ ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో అన్ని ఈజిమెంట్ హక్కులతో సహా. | | |
| 18 | 1. శ్రీ వరద రవి కుమార్ తండ్రి వి. సుబ్బ రామయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి వరద శ్రావణి కేరాఫ్ వరద రవి కుమార్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 11-49-3, వాసవి నగర్, శాంతి నగర్, వడ్డేపల్లి (మం॥), మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 509132. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000261 & రూ. 20,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 12,68,793/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జోగులాంబ గద్వాల్ జిల్లా, వడ్డేపల్లి మం॥, వడ్డేపల్లి గ్రామపంచాయతీ శివారు, సర్వే నెం. 149 పైకి లోని ఇం.నెం. 11-49/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-పడమర ఉత్తరం-దక్షిణం విస్తీర్ణము: 234.77 చ॥గ॥లు. సరిహద్దులు: ఉత్తరం: అమ్మకందారుల యొక్క స్థలం, దక్షిణం: 10 అడుగుల రోడ్డు, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: కె. కురువ కృష్ణ ప్లాటు. | | |
| 19 | 1. శ్రీ ఏనుగంటి నవీన్ తండ్రి వై. నాగార్జున ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఏనుగంటి శ్రీదేవి భర్త వై. నాగరాజు ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ ఏనుగంటి సరేంద్ర తండ్రి వై. నాగార్జున ...రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-1594, గాంధీనగర్, ఎమ్మిగనూర్ (గ్రా॥ & మం॥), కర్నూలు జిల్లా - 518360. రుణ దరఖాస్తు నెం. AP/KUR/YMGR/A000000007 & రూ. 25,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 23,50,327/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు మరియు ఎస్.ఆర్.ఓ. ఎమ్మిగనూర్, ఎమ్మిగనూర్ మున్సిపల్ పరిధిలో, ఎమ్మిగనూర్ టౌన్, వార్డు నెం. 1 వద్ద ఉన్న సర్వే నెం. 360 ఎ/2లో 80 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 19 పడమటి భాగములోని ఇం.నెం. 1-1594 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బి.కె. వీరభద్ర గౌడ్ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: నాగేశ్వరరావుకు చెందిన అదే ప్లాట్‌లోని మిగిలిన స్థలం, పడమర: ప్లాట్ నెం. 20. పార్టీషన్ డీడ్ నెం. 8193/2021, సేల్ డీడ్ నెం. 2730/1993. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

**తేది: 21.08.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,** సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

**పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం**

**ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం**

**ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన**

**మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్**

**అమరావతి,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ):** కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయ మన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్దిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిన్నిస్‌రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

**అమరావతి,ఆగస్ట్20(ఆర్‌ఎన్‌ఎ):** ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామి కవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

## విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

**అమరావతి,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ):** విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ- ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు-కు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు- డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు- మంజూరుచేసింది.

## కర్నూలు జిల్లా చిగిలిలో విషాదం

**నీటికుంటలో పడి ఆరుగురు విద్యార్థుల దుర్మరణం**

కర్నూలు,ఆగస్టు20(ఆర్‌ఎన్‌ఎ): ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో విషాదం చోటు-చేసుకుంది. నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే. ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు.చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే, ఇటీ-వల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. మరో విద్యార్థి గ్రామస్థులకు ప్రమాదం గురించి సమాచారం ఇచ్చాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలిలో విషాదం నెలకొంది.

# పేదలపక్షపాతి...

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఏ కూటమికే తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికల్లో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలిగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988–90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోటముల మాట నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

ఎడిటోరియల్

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

## మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్

**న్యూఢిల్లీ,(నినాదం):** మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి – అద్వానీ తరానికి చెందిన వారందరినీ తప్పిం చిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాధ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలం య్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమం లో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అను కోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన, నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అల వాటు




చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయ త్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివా ర్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాలంటే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్ఎస్ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్ఎస్ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అనన్నట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ-చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆడ్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకురాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్న దన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్ఎస్ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్ఎస్ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

## అవసరమైతే నియంత్రణ విధించండి

## అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ–వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు



తెచ్చుకుంటు–న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.



# ఢిల్లీలో అనూహ్య ఘటన

### సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి

### సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు


### దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్య మంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దుర దృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రా యాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# అసమాన సంగీత దర్శకులు ఆది నారాయణ రావు

భారతీయ సంప్రదాయ సంగీతాన్ని సినిమా శైలికి మార్చిన గొప్ప సంగీత విద్వాంసులు ఆదినారాయణ రావు. తన సంగీతంతో అనేక పాటలకు ప్రాణం పోశారు. సరైన టెక్నాలజీ లేని రోజుల్లో ఆయన స్వరపరచిన పాటలు నేటి పాటలకు ఏవిధంగానూ తీసిపోకుండా వున్నాయి. అటు సంగీత ప్రియులను, ఇటు సామాన్యులను, తన సంగీతంతో మంత్రముగ్ధుల్ని చేసిన సంగీత మాంత్రికులు ఆయన. దశాబ్దాల కాల గమనంలో తెలుగు వారి నోళ్లలో ఆయన స్వర పరచిన పాటలు వేల నోళ్లలో నానుతోనే ఉన్నాయి.

పెనుపాత్రుని ఆదినారాయణ రావు (ఆగష్టు 21, 1914 – జనవరి 25, 1991) తెలుగు సినిమా సంగీత దర్శకులు, నిర్మాత. సినీ సంగీత సామ్రాణిగా ఒకనాడు తెలుగు చిత్రసీమకు ఏలిన... ఆయన సతీమణి, నటి అంజలీదేవి పేరుతో స్థాపించిన అంజలీ పిక్చర్స్ అధినేత ఆది నారాయణ రావు. ఆయన ఆగష్టు 21, 1914 సంవత్సరంలో విజయవాడలో కృష్ణాష్టమి రోజున జన్మించారు. బాల్యం లోనే శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి వారి 'సావిత్రి' నాటకంలో నారదుని పాత్ర పోషించారు. విజయ నగరం జిల్లా సాలూరుకు చెందిన 'పెద గురువు' అనే పట్రాయని నరసింహశాస్త్రి వద్ద గాత్రం, హార్మోనియం వాయిద్యాలలో శిక్షణ పొందారు. తరువాత కాకినాడ మెక్లారిన్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్ చదివారు. అప్పుడు అమెచ్యూర్ అసోసియేషన్, బర్మాషెల్ అసోసియేషన్ సంస్థలకు రచన, సంగీత బాధ్యతలు వహించే వారు. ఆ తరువాత సి.పుల్లయ్య దర్శకత్వం వహించిన గొల్లభామ చిత్రానికి గీత రచయితగా చలనచిత్ర రంగ ప్రవేశం చేశారు. 1950లో బి.ఎ.సుబ్బారావు



నిర్మించిన పల్లెటూరి పిల్ల చిత్రానికి మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించారు. అర్ధాంగి అంజలీదేవి పేరుతో 1953లో అంజలీ పిక్చర్స్ స్థాపించారు. అంజలీదేవి తన భర్త ఆదినారాయణ రావుతో కలసి సొంత నిర్మాణ సంస్థ 'అంజలీ పిక్చర్స్'ను స్థాపించి తెలుగు, తమిళం, హిందీ భాషలలో దాదాపు 28 సినిమాలను నిర్మించారు. అనార్కలి, చండీప్రియ, సువర్ణ సుందరి, స్వర్ణ మంజరి, మహాకవి క్షేత్రయ్య, భక్త తుకారాం వంటి సంగీత ప్రధాన చిత్రాలను నిర్మించారు. 1955లో నిర్మించిన అనార్కలి చిత్రం వీరిని ఉత్తమ నిర్మాతల కోవలోకి చేర్చింది. ఇందులోని 'రాజశేఖరా నీపై మోజు తీరలేదురా' అనే మధుర గీతం ఆయన సంగీత స్వర విన్యాసానికి ఒక మచ్చుతునక. 1957లో రూపొందించిన సువర్ణ సుందరి తెలుగు, తమిళ, హిందీ భాషలలో స్వర్ణోత్సవాలు జరుపుకున్న సంగీత సంగీత నిధి. సతీ సక్కుబాయి ఆయన కీర్తి కిరీటాన మరో కలికితురాయి. చండీప్రియ (1980), కన్నవారిల్లు (1978), మహాకవి క్షేత్రయ్య (1976) – నిర్మాత కూడా, అల్లూరి సీతా రామరాజు (1974), భక్త తుకారాం (1973), పెద్ద కొడుకు (1972), మోసగాళ్ళకు మోసగాడు (1971), అగ్ని పరీక్ష (1970), అమ్మ కోసం (1970) – నిర్మాత కూడా, సతీ సక్కుబాయి (1965), స్వర్ణ మంజరి (1962) – నిర్మాత కూడా, ఋణాను బంధం (1960), సువర్ణ సుందరి (1957) – నిర్మాత, రచయిత కూడా, అనార్కలి (1955), అన్నదాత (1954), పరదేశి (1953) – నిర్మాత కూడా, మాయల మారి (1951), పల్లెటూరి పిల్ల (1950), గొల్లభామ (1947) తదితర తెలుగు, తమిళ సినిమాలకు సంగీతం కూర్చారు. ఆయన 1991 సంవత్సరంలో జనవరి 25 న పరమ పదించారు. తెలుగు సంగీత ప్రియుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

## రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు



**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# నామమాత్రాలైన వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు

## నేషనల్ సీనియర్ సిటిజన్స్ డే

కన్నవారు, తాము పెంచి పెద్ద చేసిన తమ వారు, బంధు బాంధవులు, కడదాక తమకు వెన్నంటి ఉంటారని అనుకుని, అశక్తత ఆవహించిన ముదిమి వయసులో, అందరూ వదిలి వేస్తుండగా, ఒంటరితనం భరించడం భయంకరమైన వేళ... విధి వంచితులైన ఎందరో వయోవృద్ధులు, పడుతున్న బాధలు వర్ణనాతీతం. వయో వృద్ధుల సంక్షేమార్థం చేసిన చట్టాలు, వాటి అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కాగితాలకే పరిమితమై, ఆచరణకు నోచుకోలేక మృగ్యాలే అవుతున్నాయి. భారత దేశంలో ప్రస్తుతము 15కోట్లమంది వృద్ధులున్నారు. 2050 నాటికి వీరి సంఖ్య 32.3కోట్లకు చేరుతుందని అంచనా. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంఖ్య అప్పటికి రెండున్నర కోట్లు దాటే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోవృద్ధులు ఉండగా, వీరిలో 10 శాతంకు మించకుండా ఆర్థికంగా, ఆరోగ్యంగా, తమ తమ పిల్లల, బంధువుల వద్ద ఉంటుండగా, మరికొందరు తమ పిల్లలే చేర్పించిన అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో తమ దుస్థితిని తామే తిట్టు కుంటూ, కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలితో అలమటిస్తూ, అనారోగ్యాలకు బలి అవుతూ, నిరాదరణ నీడలో మగ్గుతూ, ఎందరో తమ దుస్థితికి ఆవేదన చెందుతుండటం హృదయ విదారకమై, గుండెలను పిండి వేస్తున్న సచిత్రం సర్వత్రా సాక్షాత్కార మిస్తున్నది. దేశంలో నెలకొన్న పరిస్థితుల వల్ల సామాన్యులకు నానాటికీ బతుకు భారము అవుతున్న రోజులివి. అదేక్రమములో వృద్ధుల పట్ల నిరాదరణ కూడా అంతకంతకు ఎక్కువై పోతోంది. దేశాన్ని పాలిస్తోంది ప్రధానంగా వృద్ధనేతలే అయినప్పటికీ వయోవృద్ధుల సమస్యలకు పరిష్కారం కనబడక పోవడము అసలైన విషాదం. దేశంలోని ప్రతి అయిదుగురి వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేదింపులకు గురవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులే వృద్ధుల పాలిట శత్రువులుగా మారుతున్నారు. దూషణలకు పాల్పడటమే కాకుండా కొందరు శారీరక హింసకూ పాల్పడు తుండటం పతనమవుతున్న మానవతా విలువలకు



నిదర్శనం. వాస్తవానికి వృద్ధులు జాతి సంపద! వారి అనుభవాలు ముందు తరాలకు అమూల్యమైన పాఠాలు. అందుకే పాశ్చాత్య దేశాలు వృద్ధుల సంరక్షణకు దీటైన చట్టాలు రూపొందించాయి. బతికినంత కాలం వృద్ధులను కుటుంబ సభ్యులు ఆదరణతో చూసుకునే విధంగా పటిష్ఠ నిబంధనలు చట్టంలో పొందు పరచారు. అనేక దేశాలు చట్టాలు చేసిన 50 ఏళ్ళ తర్వాత, "తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007" మన దేశంలో రూపొందించ బడ్డది. ఐతే దీని గురించి ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించక పోవడం, సదరు చట్టంపై చాలా మందికి అవగాహన లేకపోవడం, సర్వత్రా కనిపిస్తున్నది. ఫలితంగా ఆ చట్టం నిరుపయోగం అవుతున్నది. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వయోవృద్ధులను, సీనియర్ సిటిజన్లను కుమారులు, కూతురులు విడిచిపెట్టి, పరిత్యాగం చేసే విధంగా, బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా, చట్ట ప్రకారం శిక్షార్హమే. శిక్షాకాలం ఒక టర్మ్‌కు, మూడు మాసాల జైలు శిక్ష లేదా అపరాధ రుసుము, గరిష్టంగా ఐదు వేల రూపాయలు, రెండింటిని విధించవచ్చు. జిల్లాస్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కు జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్. డీ. ఓ. నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్లకు వేరుగా క్యూ పద్ధతి ప్రవేశపెట్టాలని, దీర్ఘకాలిక, అంతిమ పునర్వికాసం లేని రోగాల చికిత్సల సదుపాయాలు, ప్రభుత్వమే కల్పించాలని, 2007 సంక్షేమ చట్టం నిర్దేశిస్తున్నా, అమలుకు నోచుకోక పోవడం శోచనీయం. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం జారీచేసిన వృద్ధుల సీనియర్ సిటిజన్ సంక్షేమ చట్టం పై, సదవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఒక వృద్ధాశ్రమం, సీనియర్ సిటిజన్ "డే కేర్" సెంటర్ల నిర్వహణ, ప్రతి మండలంలో వీరి రక్షణ, వైద్య సహాయం కోసం వైద్యశాల, బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా మరిచింది. వయోవృద్ధుల సంక్షేమానికి ఒక డైరెక్టరేటును ఏర్పరచి తగిన నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. జిల్లాలలో సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ లను నెలకొల్పాలి. తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ నియమావళి చట్టం 2011 నిబంధనల మేరకు, జిల్లా కేంద్రాలలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు, డివిజన్ కేంద్రాలలో ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసి బాధితుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలి. ఇతర రాష్ట్రాలలో రవాణా సంస్థల బస్సులలో, 30 శాతం రాయితీ ఉండగా, తెలంగాణలో ఇప్పటివరకు లేదు. ఇంటి పన్నులో 30% రాయితీ ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. కళ్ళజోళ్ళు, వినికిడి తదితర పరికరాలు, వీల్ చైర్స్, వాకింగ్ సాధనాలు అందించాలి. వీరి రక్షణ చర్యలు గైకొనాలి. దేవాలయాలలో ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించాలి.

### "సమస్యల పరిష్కారానికి స్వచ్ఛంద సంఘాలు"

జగిత్యాల జిల్లాలో 80 వేల మంది వయో వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, సౌకర్యాల కల్పనకు, "ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్" ఏర్పాటయింది. విద్యాధికులు, అనుభవైక వైద్యులైన, ఉద్యోగ సంఘాల సీనియర్ నేత హరి అశోక్ కుమార్ అధ్యక్షతన అసోసియేషన్ సమర్థ వంతంగా నిర్వహించ బడుతున్నది.

–రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

## హెల్దీ లైఫ్ కోసం మీ డైట్‌లో తప్పక ఉండాల్సిన 7 కూరగాయలు ఇవే..!



మంచి ఆరోగ్యం కావాలంటే మన డైట్‌లో పర్ఫెక్ట్ పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కూరగాయలు శరీరానికి అవసరమైన విటమిన్లు, మిన రల్స్, యాంటీఆక్సిడెంట్లను అందించి మనల్ని ఫిట్‌గా ఉంచుతా యి.మరి ఎలాంటి కూరగాయలు మన మెనూలో ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. బ్రోకలీ.. బ్రోకలీలో విటమిన్ , ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తరచుగా తింటే గుండె జబ్బులు తగ్గుతాయి. కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

**పాలకూర..**
పాలకూర ఐరన్, మెగ్నీషియం, అలాగే కొన్ని ఫైటో న్యూట్రియెంట్లతో నిండి ఉంటుంది. ఇది మనకు పవర్ ఇస్తుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇంకా అవయవాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

**క్యారెట్..**
క్యారెట్ లో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును అదుపులో ఉంచుతుంది. చర్మం మెరిసేలా చేయడంలోనూ ఇది చాలా హెల్ప్ అవుతుంది. అందుకే క్యారెట్‌ను తరచుగా ఆహారంలో చేర్చుకోవడం మస్ట్.

**టమోటా..**
టమోటాలో ఎక్కువగా ఉండే లైకోపీన్ గుండె ఆరోగ్యానికి బెస్ట్ ఫ్రెండ్. క్యాన్సర్ రిస్క్ ను తగ్గించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. స్కిన్ గ్లో కోసం టమోటా సహజంగా పనిచేస్తుంది.

**వెల్లుల్లి..**
వెల్లుల్లిలో నాచురల్ యాంటీబాక్టీరియల్ పదార్థాలు ఉంటాయి. ఇవి మన బాడీకి ఒక ప్రొటెక్షన్ లా పనిచేసి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. బీపీని తగ్గించడంలో, హార్ట్ ను హెల్తీగా ఉంచడంలో వెల్లుల్లి స్పెషల్‌గా పని చేస్తుంది.


**స్వీట్ పొటాటో..**
స్వీట్ పొటాటోలో ఫైబర్, విటమిన్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. ఇవి మన డైజెషన్ సిస్టమ్‌ను మెరుగుపరుస్తాయి. బీపీని కంట్రోల్ చేయడంలోనూ చిలగడదుంపలు హెల్ప్ చేస్తాయి.

**కాలీఫ్లవర్..**
కాలీఫ్లవర్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. సెల్స్ హెల్త్‌ను కాపాడి మన బాడీని స్ట్రాంగ్ గా ఉంచుతాయి.


ఈ కూరగాయలను మీ డైట్‌లో చేర్చుకుంటే బాడీకి కావాల్సిన పోషకాలు లభించడంతో పాటు.. రోగాలను నివారించే పవర్ కూడా పెరుగుతుంది. ఇంకెందుకు లేట్ ఈ వెజిటేబుల్స్ ట్రై చేసి చూడండి.



# స్మోకింగ్ మాత్రమేకాదు,,, ఊపిరితిత్తుల క్యాన్సర్ వీటివల్ల వస్తుంది?



ధూమపానం వంటి పొగాకు ఉత్పత్తుల వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ధూమపానం, పొగాకు వినియోగం మాత్రమే కాదు అనేక ఇతర అంశాలు కూడా ఊపిరితిత్తుల వ్యాధికి కారణమవుతాయట.ముఖ్యంగా కలుషితమైన గాలికి నిరంతరం గురికావడం వల్ల ఊపిరితిత్తులు కూడా దెబ్బతింటాయి. 2.5 కంటే ఎక్కువ కాలుష్య స్థాయిలు ఉన్న నగరాల్లో నివసించే వారికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.అధిక దుమ్ము ధూళి ఊపిరితిత్తులను కూడా దెబ్బతీస్తుంది. దుమ్ము ధూళికి నిరంతరం గురికావడం వల్ల ఊపిరితిత్తుల కణజాలంలో దుమ్ము కణాలు పేరుకుపోతాయి. ఇది వాయుమార్గాలను




దెబ్బతీస్తుంది. కాబట్టి బయటకు వెళ్ళేటప్పుడు మాస్క్ ధరించడం మంచిది.విష వాయువులు, క్లోరిన్, డీజిల్ పొగలు, బెంజీన్ పొగలకు నిరంతరం గురికావడం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి. ఇవి ప్రధానంగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీస్తాయి. నాణ్యత లేని ఆహారం, వ్యాయామం లేకపోవడం, క్షయ, ఉబ్బసం వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఊపిరితిత్తుల అనారోగ్యానికి దోహదం చేస్తాయి. వీటివల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.కొంతమందికి వారసత్వంగా ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి. ఈ అంశాల వల్ల ధూమపానం చేయకపోయినా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యాధిలో అనువంశికత అంటే కుటుంబంలో ఎవరికైనా ఇంటే వారి వంశంలోని ఇతరులకు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.సోడియం అధికంగా ఉండే ఆహారాలు తినడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం దెబ్బతింటుంది. అవును.. ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతాయి. కాబట్టి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రోజుకు 2300 మి.గ్రా కంటే ఎక్కువ సోడియం తీసుకోవడం మానుకోవాలి. మీరు ధూమపానం చేయకపోయినా మీ చుట్టూ ఉన్న ఎవరైనా ధూమపానం చేసినా ఆ పొగ మీ శరీరంలోకి ప్రవేశిస్తే మీ ఊపిరితిత్తులు దెబ్బతింటాయి.

# ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు వస్తుంది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

కలుషితమైన ఫుడ్ లేదా వాటర్ వల్ల మన శరీరంలోకి హానికరమైన క్రిములు చేరితే దాన్ని ఫుడ్ పాయిజనింగ్ అంటారు. చాలా మంది ఒకటి, రెండు రోజుల్లో దీని నుంచి బయటపడతారు.కానీ ఇమ్యూనిటీ తక్కువ ఉన్నవాళ్లు.. ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏళ్లు పైబడిన వాళ్లకు ఇది ప్రమాదకరంగా మారవచ్చు.ఫుడ్ పాయిజనింగ్ కు ప్రధాన కారణాలు బ్యాక్టీరియా, వైరస్ లేదా వాటి నుంచి వచ్చే టాక్సిన్స్. తిన్న కాసేపటికే వాంతులు, వికారం, మోషన్స్, కడుపునొప్పి, జ్వరం లాంటి సింప్టమ్స్ కనిపిస్తాయి.

**లక్షణాలు ఎప్పుడు కనిపిస్తాయి..?**
సాధారణంగా కలుషిత ఆహారం తిన్న 2 నుంచి 6 గంటల్లో లక్షణాలు బయటపడతాయి. ఇది దేని వల్ల వచ్చిందో దానిపై ఆధారపడి ఉంటుంది. చాలా సందర్భాల్లో లక్షణాలు 12 నుంచి 48 గంటల వరకు ఉండి ఆ తర్వాత తగ్గిపోతాయి. ఫుడ్ పాయిజనింగ్ రాకుండా ఉండాలంటే



ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**
క్లీనింగ్.. ఫుడ్ తినే ముందు, మాంసం లేదా కూరగాయలను పట్టుకున్న తర్వాత చేతులను కనీసం 20 సెకన్ల పాటు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. చేతుల లోపల, బయట, గోళ్ల చుట్టూ బాగా క్లీన్ చేసుకోవాలి.
కిచెన్ క్లీనింగ్.. కిచెన్‌లో వాడే కటింగ్ బోర్డులు, మిక్సర్లు, జ్యూసర్లు అన్నీ వేడి నీళ్లు, సబ్బుతో శుభ్రం చేయాలి.
బట్టలు.. వంటకు వాడే డిష్ క్లాత్‌లు, టవల్లను తరచుగా వేడి నీటిలో లేదా వాషింగ్ మెషీన్ లో ఉతకాలి. వాటిని కిచెన్ లో వేరే పనులకు వాడకూడదు.
కాయగూరల శుభ్రత.. పండ్లు, కూరగాయలు ఉప్పు, పసుపు, వెనిగర్ లేదా చింతపండు కలిపిన నీటిలో కొద్దిసేపు నానబెట్టి తర్వాత శుభ్రంగా కడగాలి. పూర్తిగా క్లీన్ చేశాకే వాటిని కట్ చేయాలి.

**ఫుడ్ పాయిజనింగ్‌కి కారణమయ్యే క్రిములు**
సాల్మొనెల్లా.. ఇది చాలా కామన్. సరిగ్గా ఉడకని చికెన్, పచ్చి గుడ్ల ద్వారా ఇది వస్తుంది.
అన్ని రకాలు ప్రమాదకరం కావు. కానీ కొన్ని జాతులు పేగుల్లో ఇన్ఫెక్షన్ కలిగిస్తాయి. ఇవి ఎక్కువగా సరిగా ఉడకని మాంసం లేదా ఆకుకూరల్లో ఉంటాయి.
స్టెరియా.. చీజ్, డెలి మీట్స్, హాట్‌డాగ్స్ ద్వారా వ్యాపిస్తుంది. ప్రెగ్నెంట్ లేడీస్‌కు ఇది చాలా ప్రమాదకరం.
నోరోవైరస్.. ఉడికించని షెల్‌ఫిష్, ఆకుకూరలు తినడం వల్ల లేదా ఈ వ్యాధి ఉన్న వ్యక్తి ద్వారా సంక్రమిస్తుంది.
హెపటైటిస్ కలుషితమైన వాటర్, ఐస్ లేదా షెల్‌ఫిష్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది కాలేయంపై ఎఫెక్ట్ చూపుతుంది.
స్టెఫిలోకాకస్.. ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి చేతుల ద్వారా ఫుడ్‌కి చేరుతుంది. మన బాడీలోని చాలా భాగాలపై ఇది ఎఫెక్ట్ చూపుతుంది.

నినాదం మార్కెట్

## హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు ఓ గుడ్‌న్యూస్.. ఓ బ్యాడ్ న్యూస్

మీరు బ్యాంక్ కస్టమర్ అయితే మీకు ఒక ముఖ్యమైన వార్త ఉంది. ఆగస్టు 22 రాత్రి 11 గంటల నుండి ఆగస్టు 23 ఉదయం 6 గంటల వరకు దాదాపు ఏడు గంటల పాటు బ్యాంక్ కొన్ని సేవలను నిలిపివేస్తుంది. రాబోయే కాలంలో సేవలు మెరుగ్గా, వేగంగా ఉండేలా వ్యవస్థ నిర్వహణ కోసం ఈ పని జరుగుతోందని బ్యాంక్ తెలిపింది. ఈ సమయంలో ముఖ్యంగా చాట్ బ్యాంకింగ్, WhatsApp, SMS లలో అందుబాటులో ఉన్న కొన్ని కస్టమర్ సపోర్ట్ సేవలు మూలిచిపోనున్నాయి. అందువల్ల ఈ సమయంలో మీకు ఏదైనా ముఖ్యమైన పని ఉంటే ముందుగా దాన్ని పూర్తి చేయండి. ఎందుకంటే ఈ గంటల్లో ఈ సేవలు అందుబాటులో ఉండవు.

**ఏ సేవలు నిలిచిపోతాయి:** ఈ సమయంలో మీరు ఫోన్ బ్యాంకింగ్ ఆటోమేటిక్ వ్యవస్థను ఉపయోగించలేరు. అలాగే ఇమెయిల్ లేదా సోషల్ మీడియా ద్వారా బ్యాంకు నుండి సహాయం పొందడం కష్టం అవుతుంది. ఈ సమయంలో చాట్ బ్యాంకింగ్, SMS బ్యాంకింగ్ సౌకర్యాలు కూడా పనిచేయవు. ఈ సేవలన్నీ ఆగస్టు 22 రాత్రి 11 గంటల నుండి ఆగస్టు 23 ఉదయం 6 గంటల వరకు మూసివేయబడతాయి. అయితే కొన్ని సేవలు పూర్తిగా పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఫోన్ బ్యాంకింగ్ ఏజెంట్‌ను సంప్రదించవచ్చు. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా మీ లావాదేవీలు చేయవచ్చు. దీనితో పాటు వంటి సౌకర్యాలు కూడా ఈ సమయంలో పనిచేస్తూనే ఉంటాయి. వీటితో మీరు ఎటువంటి అంతరాయం లేకుండా పని చేయగలుగుతారు.

**ఈ నిర్వహణ ఎందుకు జరుగుతోంది?**
బ్యాంక్ ఎల్లప్పుడూ తన సాంకేతిక వ్యవస్థను మెరుగ్గా, సురక్షితంగా చేయడానికి ప్రయత్నిస్తుంది. దీని కోసం వ్యవస్థ నిర్వహణ ఎప్పటికప్పుడు అవసరం. HDFC బ్యాంక్ ఈ పనిలో భాగంగా తన డిజిటల్, ఇతర వ్యవస్థలను శుభ్రపరచడం, మెరుగుపరచడం కూడా చేస్తోంది. ఇది కొత్తేమీ కాదు, బదులుగా మీరు భవిష్యత్తులో మెరుగైన, అంతరాయం లేని సేవలను పొందగలిగేలా బ్యాంక్ ఇటువంటి నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేస్తూనే ఉంటుంది.

**ముఖ్యమైన పనిని ముందుగానే పూర్తి చేసుకోండి:**
పైన పేర్కొన్న క్లోజ్ సేవలకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బ్యాంకింగ్ సేవ మీకు ఉంటే ఆగస్టు 22 రాత్రి 11 గంటలలోపు దాన్ని పూర్తి చేయండి. తరువాత ఈ సేవలు దాదాపు 7 గంటల పాటు అందుబాటులో ఉండవు. అలాగే మీరు సమస్యలను ఎదుర్కోవచ్చు. కస్టమర్లు ముందుగానే సిద్ధం




కావడానికి బ్యాంక్ ఈ సమాచారాన్ని సకాలంలో అందించింది. నిర్వహణ ముగిసిన వెంటనే బ్యాంక్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుంది.

**బోనస్ ప్రకటన:**
ఇప్పుడు బ్యాంకు తన కస్టమర్లకు శుభవార్త అందించింది. అదే బోనస్ ప్రకటన. బ్యాంక్ 1:1 బోనస్ ఇష్యూ రికార్డు తేదీ దగ్గర పడుతుండటంతో షేరు ధర మరోసారి రూ.2,000 దాటింది. ఈ మెగా బ్యాంక్ చరిత్రలో తొలిసారిగా లాభాలను ఆర్జించబోతోంది. అయితే మీరు బ్యాంక్‌లో షేర్లు కొనుగోలు చేసినట్లయితే మీకు లాభం చేకూరనుంది. అది 58,315.45% ఆల్-టైమ్ లాభాలను ఇచ్చి, పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. ఆగస్టు 18న మార్కెట్ సమయం ముగిసిన తర్వాత బ్యాంక్ షేరు ధరలో రూ.2003.65 వద్ద ముగిసింది. మార్కెట్ క్యాప్ రూ.15,37, 788.89 కోట్లకు చేరుకుంది. ఇది దాని 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,036.30కి దగ్గరగా ఉంది.

**రూ. 20,000 పెట్టుబడి రూ. 1.16 కోట్లుగా మారింది:**
ఉదాహరణకు, ఒక పెట్టుబడిదారుడు ఏప్రిల్ 5, 1996న రూ.20,000 విలువైన బ్యాంక్ షేర్లను కొనుగోలు చేసి ఉంటే 58,315.45% ఆల్-టైమ్ లాభాలతో వారి పెట్టుబడి రూ.1,16,83,090 లేదా రూ.1.16 కోట్ల కార్పస్‌కు పెరిగి ఉండేది. 1:1 బోనస్ ఇష్యూకు రికార్డ్ తేదీ, ఎక్స్-బోనస్ తేదీ ఆగస్టు 26, 2025న నిర్ణయించింది.
మీరు బ్యాంక్‌లో ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున 100 షేర్లను కలిగి ఉన్నారని అనుకుందాం. బోనస్ రికార్డ్ తేదీలో మార్కెట్ ప్రతిచర్య లేదని ఊహిస్తే, 1:1 బోనస్ ఇష్యూ నిష్పత్తిలో మీరు 100 ఉచిత షేర్లను (100 ఇప్పటికే ఉన్న షేర్లు %ఇ% 1/1) అందుకుంటారు. ఇది మీ మొత్తం షేర్ల సంఖ్యను 200 షేర్లకు తీసుకువెళుతుంది. కానీ షేర్ ధర విలువ ఒక్కొక్కటి రూ. 1,000కి తగ్గించబడుతుంది. అందుకే మీ పోర్ట్‌ఫోలియోలో ఎటువంటి పెరుగుదల లేదా పతనం ఉండదు. మీ సంపద అలాగే ఉంటుంది.

# రైళ్లలో కూడా విమానాల మాదిరిగానే నిబంధనలు

మీరు రైలులో ప్రయాణించి ఎప్పుడూ బరువైన బ్యాగులతో బయటకు వెళుతుంటే ఇప్పుడే కొంచెం జాగ్రత్తగా ఉండండి. రైల్వేలు ఇప్పుడు ప్రయాణికుల లగేజీపై నిఘా ఉంచడానికి సన్నాహాలు చేస్తున్నాయి. విమానాశ్రయంలో బ్యాగుల బరువును తూకం వేసినట్లే ఇప్పుడు రైళ్లలో కూడా అదే నియమం అమలు కానుంది. అంటే నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ లగేజీని తీసుకెళ్లినందుకు మీరు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం.. రైల్వే మంత్రిత్వ శాఖలోని సమాచార, ప్రచార కార్యనిర్వాహక డైరెక్టర్ దిలీప్ కుమార్ ఇక నుండి ప్రయాణికులు తమ లగేజీని రైల్వే స్టేషన్‌లో తూకం వేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు. దీని కోసం ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను ఏర్పాటు చేస్తారు. బ్యాగ్ నిర్దేశించిన బరువు కంటే ఎక్కువగా ఉంటే ప్రత్యక్ష జరిమానా విధిస్తారు. మొదటి దశలో ప్రయాగ్‌రాజ్, మీర్జాపూర్, కాన్పూర్, అలీఘర్ వంటి పెద్ద స్టేషన్లలో ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారని తెలిపారు. తర్వాత అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వస్తుందన్నారు.



**ఏ తరగతిలో ఎంత లగేజీ తీసుకెళ్లవచ్చు?**
రైల్వే నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు వాటిని కఠినంగా అమలు చేస్తారు. ప్రతి ప్రయాణికుడి తరగతి ప్రకారం లగేజీని తీసుకెళ్లే పరిమితి నిర్ణయిస్తారు. ఫస్ట్ ఏసీలో ప్రయాణించే వారు 70 కిలోల లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. అదనంగా 15 కిలోల అలవెన్స్ ఉంటుంది. అవసరమైతే పార్శిల్ వ్యాన్‌లో 65 కిలోల వరకు లగేజీని బుక్ చేసుకోవచ్చు. సెకండ్ ఏసీకి 50 కిలోల పరిమితిని నిర్ణయించారు. 10 కిలోల అలవెన్స్‌తో పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా తీసుకెళ్లవచ్చు. థర్డ్ ఏసీ, ఏసీ చైర్ కార్‌లో ప్రయాణించే వారు 40 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. 10 కిలోల అలవెన్స్ కూడా ఉంది. పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా బుక్ చేసుకోవచ్చు.స్లీపర్ క్లాస్‌లో 40 కిలోల వరకు లగేజీ ఉచితం, 10 కిలోల అదనపు డిస్కౌంట్ కూడా ఉంటుంది. పార్శిల్ వ్యాన్‌లో 70 కిలోల వరకు బుకింగ్ చేసుకోవచ్చు. జనరల్/సెకండ్ క్లాస్ ప్రయాణికులు 35 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లవచ్చు. దానితో పాటు 10 కిలోల డిస్కౌంట్ కూడా ఉంటుంది. దీనితో పాటు పార్శిల్ వ్యాన్‌లో 60 కిలోల వరకు లగేజీని పంపవచ్చు.

**బ్యాగ్ సైజు కూడా నిర్ణయిస్తారు:**
బరువు మాత్రమే కాదు, మీ బ్యాగ్ పరిమాణం కూడా నిర్దేశించిన పరిమితిలో ఉండాలి. సాధారణంగా ట్రంక్, సూట్‌కేస్ లేదా బాక్స్ పరిమాణం 100 సెం.మీ 60 సెం.మీ 25 సెం.మీ మించకూడదు. థర్డ్ క్లాస్, చైర్ కార్ కోసం ఈ పరిమితి ఇంకా తక్కువగా ఉంటుంది. అంటే 55 సెం.మీ 45 సెం.మీ 22.5 సెం.మీ. మీ బ్యాగ్ దీని కంటే పెద్దదిగా ఉంటే దానిని బ్రేక్ వ్యాన్ ద్వారా పంపవలసి ఉంటుంది. దీనికి కనీసం రూ. 30 ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది.5 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు కూడా లగేజీ పరిమితి ఉంటుంది. అంటే వారు పెద్దల మాదిరిగా ఎక్కువ బరువును మోయలేరు. అలాగే 50 కిలోల కంటే ఎక్కువ బరువున్న ఎవరినీ అనుమతించరు. ఒక ప్రయాణికుడు పెద్ద బ్యాగుతో ఎక్కి దారిని అడ్డుకుంటే లేదా ఇబ్బంది కలిగిస్తే అతనికి జరిమానా విధిస్తారు.

**అదనపు లగేజీకి ఎంత ఛార్జ్ అవుతుంది?**
నిర్దేశించిన పరిమితికి మించి లగేజీని తీసుకెళ్లినట్లయితే మీరు దానికి చెల్లించాల్సి ఉంటుంది. ఉచిత భత్యం ముగిసిన వెంటనే అదనపు లగేజీకి సాధారణ బుకింగ్ రేటు కంటే 1.5 రెట్లు వసూలు చేస్తారు. మీరు కనీసం రూ. 30 చెల్లించాలి. ముఖ్యంగా పండుగలు లేదా సెలవు దినాలలో రైళ్లు ప్రయాణికులతో నిండి ఉన్నప్పుడు ప్రయాణీకుల సౌలభ్యం, భద్రత కోసం ఈ నియమాలు అవసరమని రైల్వే అధికారులు చెబుతున్నారు.

**భారీ లగేజీకి ప్రత్యేక బుకింగ్ అవసరం:**
మీరు రైలులో స్కూటర్, సైకిల్ లేదా ఏదైనా భారీ సామానును తీసుకెళ్తుంటే దానిని ఉచితంగా తీసుకె ళ్లలేరు. దీని కోసం ముందుగానే ప్రత్యేక బుకింగ్ చేసుకోవాలి. లగేజీ ఎక్కువగా ఉంటే రైల్వే పార్శిల్ కార్యాలయానికి వెళ్లి ముందుగానే బుక్ చేసుకోవడం మంచిది. చివరి క్షణంలో సమస్య ఉండవచ్చు. ప్రయాణంలో మీరు ఇబ్బందిని ఎదుర్కోవలసి రావచ్చు.

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స్ ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు.




డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు.ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

## అద్భుతం చేసిన ఎయిర్‌పేస్..

### లక్ష పెడితే రూ.42.40 లక్షలు ఇచ్చిన కంపెనీ

ఒక చిన్న కంపెనీ తన పెట్టుబడిదారులకు అదిరే లాభాలను తెచ్చిపెట్టింది. గత ఐదేళ్లలో ఆ కంపెనీ షేర్లు ఏకంగా 4240శాతం లాభాలను ఇచ్చాయి. చిన్న టెక్నాలజీ కంపెనీ అయిన ఎయిర్‌పేస్ ఇండస్ట్రీస్ షేర్లు భారీగా పెరిగాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కి చెందిన ఒక ప్రముఖ రక్షణ సంస్థ నుండి కంపెనీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందడమే దీనికి ప్రధాన కారణం. ఎయిర్‌పేస్ షేర్ల ధర రూ.25 లోపే ఉన్నప్పటికీ 5 శాతం పెరిగి రూ.21. 70కి చేరింది. గత 5 ఏళ్లుగా ఎయిర్‌పేస్ షేర్లు తమ పెట్టుబడిదారులకు అద్భుతమైన లాభాలను అందించాయి. 5 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఇప్పుడు ఆ మొత్తం దాదాపు రూ.42.40 లక్షలకు పెరగడం గమనార్హం. అంటే ఈ కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 4240శాతం రాబడిని ఇచ్చాయి.

**యూఏఈ రక్షణ సంస్థతో డీల్..**
ఎయిర్‌పేస్ ఇండస్ట్రీస్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించి కీలక విషయాలను వివరించింది. ఈ ఎల్‌వోఐ ప్రకారం.. యూఏఈ రక్షణ సంస్థ ఎయిర్‌పేస్ తయారు చేసిన అధునా తన రక్షణ డ్రోన్‌లపై ఆసక్తిని వ్యక్తం చేసిం ది. దీనికి సంబంధించి ఆ సంస్థ అధికా రులు త్వరలో భారత్‌కు వచ్చి ఎయిర్‌పేస్ డ్రోన్ల లైవ్ డెమోను చూస్తారని కంపెనీ తెలిపింది. డెమో సంతృప్తికరంగా ఉండి సాంకేతిక సామర్థ్యాలను ఆమోదిస్తే, యూఏఈ తమ రక్షణ అవసరాల కోసం ఎయిర్‌పేస్ డ్రోన్‌లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. అయితే గోప్యత కారణంగా ఆ సంస్థ పేరును ఎయిర్‌పేస్ ఇంకా వెల్లడించలేదు.

**భవిష్యత్తు ప్రణాళికలు**
కంపెనీ పురోగతి అంతగా కనిపించడం లేదని కొంతమంది వాటాదారులు ఆందోళన చెందుతుండటంపై ఎయిర్‌పేస్ స్పందించింది. సౌరశక్తి, రక్షణ డ్రోన్‌లు, అర్బన్ ఏరియల్ మొబిలిటీ, అధునాతన మౌలిక సదుపాయాలు వంటి వివిధ రంగాలపై నిరంతరం పనిచేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇవి క్లిష్టమైన, బహుళ-దశల ప్రాజెక్టులని, వాణిజ్య స్థాయికి రావడానికి పరిశోధన, ప్రోటోటైపింగ్, అనుమతులకు సమయం పడుతుందని వివరించింది. ఈ దశలో వాటాదారుల సహనం, నమ్మకం చాలా ముఖ్యమని పేర్కొంది.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

### ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్




**జవహర్‌నగర్, ఆగస్టు 20(నినాదం):** తెలంగాణ క్రీడా పాఠశాల హకీంపేట్ మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బాలబాలికలకు నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి స్టాండ్లీ జోన్స్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ పుట్టినరోజు ధ్రువపత్రాలతో ఈ నెల 24న ఆదివారం ఉదయం 7గంటల వరకు ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ కు రిపోర్ట్ చేయాలన్నారు. పరుగుపందెం, జంపింగ్, త్రోయింగ్ ఆటలు నిర్వహిస్తామని చెప్పారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చే క్రీడాకారులు 29, 30 తేదీల్లో మహబూబ్‌నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవుతారన్నారు. మరింత సమాచారం కోసం 98496 12733ని సంప్రదించాలని కోరారు.

### ఓపెన్ నాలాలు, రోడ్లు, మ్యాన్ హోల్స్

## మరమ్మతులు చేయాలి

### అధికారులకు వివరించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో భవాని నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లో పార్టీ నేతలతో కలిసి బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి పాదయాత్ర చేసి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఓపెన్ నాలలు, రోడ్లు, డ్రైనేజ్, మ్యాన్ హోల్స్ రోడ్లపై పొంగి పొర్లుతున్నందున కార్పొరేటర్ అధికారులకు సమస్య పరిష్కారానికి దారిన చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు, గోపాల్, బాబు శ్రీను, వెంకటరత్నం, అనిత, దుర్గ, కవిత, కుమారి ,సునీత, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి



**అల్వాల్, ఆగస్టు 20 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి లేఖలు పోస్ట్ కార్డ్ ఉద్యమంను అల్వాల్ లోని పోస్ట్ ఆఫీసు లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ లను పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టి యు ఎఫ్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.సురేందర్ రెడ్డి, కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ దయానంద్ కన్వీనర్ జగన్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ రాజేందర్ నియోజక వర్గం కన్వీనర్ పుట్నాల కృష్ణ వి.అనిల్‌రాజ్ శివ కుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రాహుల్ గాంధీ గారికి లేఖలు కార్యక్రమం ను ఈ నెల 20 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని లక్షలాది లేఖలు పంపించనున్నామని ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు.

### పాశం మైలారం వంటి ఘటనలు..

# పునరావృతం కాకుండా చర్యలు

### డీఆర్ఓ సంగీత



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 20 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమలలో భద్రతా పరంగా ప్రమాణాలను తనిఖీ చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్ఓ అధ్యక్షతన జిల్లా స్థాయి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా ఫైర్ ఆఫీసర్, జీఎం ఇండస్ట్రీస్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బాయిలర్ ఇన్స్పెక్టర్, బాల్క్‌డ్రగ్, ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా తనిఖీలు– తెలంగాణ ప్రభుత్వం లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్, ఫ్యాక్టరీస్ విభాగం జారీ చేసిన జీఓ ఆర్టీ నెం.331 ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం, వాటి ద్వారా తక్షణమే పరిశ్రమలు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం, తనిఖీ షెడ్యూల్ రూపొందించి, వెంటనే తనిఖీలు దశల వారీగా నిర్వహించాలని అన్నారు. తొలి దశలో జిల్లాలోని అన్ని కెమికల్ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలను నెలలోపు పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ పనిచేస్తుందా లేదో గుర్తించాలని, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, పని గంటలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా కార్మికుల భద్రతకై క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మాక్ డ్రిల్ నిర్వహించాలని డీఆర్ఓ తెలిపారు. పారిశ్రామిక వాడల్లో పనిచేసే కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏమైనా ఉల్లంఘనలు, నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కార్మికులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తూ, భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలని డీఆర్ఓ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, పీసీబీ ఈఈ వెంకటనర్సు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి.వాల్యా, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎన్.జె.వైదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయడం.. స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ





### గీతం మూడు రోజుల అకడమిక్ రైటింగ్ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో వక్తలు

**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 20 (నినాదం):** రాయడం అనేది స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ అని, బలమైన రచనా నైపుణ్యాలు మానవీయ శాస్త్రాలలోనే కాకుండా నిర్వహణ (మేనేజ్మెంట్) లో కూడా చాలా ముఖ్యమైనవని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'ఆలోచనల నుంచి ప్రభావం వరకు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పరిశోధన, వృత్తిపరమైన కమ్యూనికేషన్లో రాణించడానికి కీలకమైన, నిర్మాణాత్మక, ప్రభావవంతమైన రచనలో విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని రూపొందించారు. గ్లాస్గో విశ్వవిద్యాలయానికి చెందిన సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మితాజా చక్రవర్తిబీ అజీమ్ ప్రేమ్ జీ వర్సిటీకి చెందిన మానవ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేతా రాణిబీ గీతం బెంగళూరుకు చెందిన భాషావేత్త డాక్టర్ నూపూర్ ఆషర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ముఖాముఖి ద్వారా ఇందులో పాల్గొనేవారు విమర్శనాత్మక పఠనం, ధ్వని వాదనలను వినిపించడం, పొందికగా రాయడంలో నైపుణ్యం సాధిస్తున్నారు. అంతేగాక, నోట్సు రాసుకునే పద్ధతులను మెరుగుపరచడం, రచన యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడంపై కూడా దృష్టి పెడుతున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యశాల ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, మనం ఎందుకు, ఎలా వ్రాస్తాము, అందులో ఎదుర్కొంటున్న సవాళ్లు, రచనను రూపొందించే సమస్యలపై విద్యార్థులు ఆలోచించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ టి.శామ్యూల్, మనం ఎలా చదువుతాము, ఎలా ఆలోచిస్తాము అనేదాని గురించి ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా మాట్లాడుతూ, నేటి విద్యార్థులు తమ రచనలను మెరుగుపరుచుకోవడానికి చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలపై ఆధారపడుతున్నారని, కానీ నిజమైన పరీక్ష వారు నిజంగా ఎంత అర్థం చేసుకుంటారు, స్వయంగా వ్యక్తీకరించే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆ వ్యక్తిగత నైపుణ్యాలకు పదును పెట్టడానికే ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా విద్యా రచన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యా రచన నిర్మాణం, స్పష్టతతో రాయడం సులభం కాదని, అయినప్పటికీ ఇది విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరికీ ఎంతో అవసరమని, ఇటువంటి చొరవలు విద్యా దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ అమిత్ కుమార్ వక్తలను పరిచయం చేయగా, డాక్టర్ దేబద్రిత్తా చక్రవర్తి ఈ కార్యశాలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. కాగా, మొదటి ఏడాది యూజీ, పీజీ విద్యార్థులతో పాటు స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్ రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు కూడా ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు.

## లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం ప్రారంభం



**అల్వాల్, ఆగస్టు 20 (నినాదం):** బ్రాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ లక్ష్మి సుదర్శన మహా యజ్ఞం బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు శ్రీ స్వామివారి సన్నిధిలో భక్తుల అభీష్టం మేరకు శ్రీ లక్ష్మి సుదర్శన యాగం నిర్వహించ ఉన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యజ్ఞం వలన ప్రజలను రోగాల బారి నుండి రక్షణ కోసం అలాగే ఆరోగ్యము సంపద మరియు శాంతి కోసం సకల సంపదలతో ఆరోగ్యాలతో ప్రజలను కాపాడాలని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని యాగంలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దేవస్థానం అభివృద్ధికి దాతలు విరాళాలు అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఆచార్యులు విజయ సారథి, రఘు పంతులు, వంశీ పంతులు, ఆలయ చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం ,సామాజిక సంఘ సేవకులు శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి ,రామచంద్రరావు, వెంకట్రాంరెడ్డి, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 20 (నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల కోసం సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ81 వ జన్మదినాన్ని పురస్కరించుకొని అల్వాల్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి కేక్ కట్ చేయగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అధ్యక్షుడికి కేక్ తినిపించాడు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోట లక్ష్మీకాంత్ రెడ్డి, సూర్య కిరణ్, దేవేందర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఉదయ్ కుమార్ జాజుల నర్సింగరావు పాల్గొన్నారు.

## బిసి 'డి' నుంచి 'ఏ' మార్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

**కొడంగల్ ఆగష్టు 20(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ లో వాగ్దానమిచ్చిన ప్రకారం ముదిరాజ్ లను బిసి'డి' నుండి బిసి'ఏ'కి మార్చాలని,15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మరో ఉద్యమం మొదలు పెడతామని ముదిరాజ్ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ గా వెళ్ళి అంబేద్కర్ కూడలిలో మాట్లాడుతూ ముదిరాజ్ లను బిసి డి నుంచి ఏ లోకి మార్చేందుకు బిసి కమిషన్ ఛైర్మన్ చొరవతీసుకుని ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన తెప్పించాలని కోరారు .ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య, నాయకులు గుండుగారి తిరుపతయ్య ముదిరాజ్, మడిగెశ్రీనివాస్ ముదిరాజ్,జగతి అశోక్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,బాల్ రాజ్ ముదిరాజ్, బొంబాయి రాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సాహిత్యంలో పిహెచ్‌డి పట్టా పొందిన యువతులు

### ఇద్దరు యువతులు కొడంగల్ నియోజకవర్గ వాసులు





**కొడంగల్, ఆగష్టు,20 (నినాదం):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి బొంరాస్ పేట్ మండలం లోని యువతులు సాహిత్యం లో పరిశోధన చేసి పిహెచ్ డి పట్టాలు పొందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 84వ వార్షికోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్,ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ములుగరం కుమార్ చేతుల మీద డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు పొందినట్లు వారు తెలిపారు.పట్టాలు పొందిన వారిలో ఒకరు రేగడిమైలారం గ్రామానికి చెందిన చెవిటి అనిత, ఈమె ఈమె ప్రొ"కాశీం పర్యవేక్షణలో మిత్రకవిత్వం సమగ్ర పరిశీలన అనే అంశం పై పరిశోధన చేశారు.మరొకరు పోలేపల్లో గ్రామానికి చెందిన నర్సమ్మ దళిత సాహిత్యంపై హిందీలో పరిశోధన చేశారు.ఈమె కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో హింది భాషోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తోంది. అనిత మరియు నర్సమ్మ లు నిరుపేద కుటుంబం లో పుట్టిపెరిగి, ఉన్నత విద్యలు అభ్యసించి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ సాధించడం పట్ల బంధుమిత్రులు, విద్యావంతులు, సాహిత్యాభి లాషులు వారిని అభినందిస్తున్నారు.చదువు లపై వారికున్న ఆసక్తి ని అందరూ మెచ్చుకుంటున్నారు.

## టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహనీయుడు

### సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ

### నీలం మధు ముదిరాజ్

### చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 20 (నినాదం):** భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయం లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్ లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడీ సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు.

### గణేష్ ఉత్సవాల్లో భాగంగా..

## పాత నేరస్తుల బైండోవర్

### మండల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు



**జవహర్‌నగర్, ఆగస్టు 20 (నినాదం ):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే పాత నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బుధవారం కాప్రా మండల్ మేజిస్ట్రేట్ ఎమ్మార్వో సుచరిత ముందు హాజరపరిచారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ సైదయ్య మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యతమిస్తున్నామని ఉత్సవాల సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు చేపట్టామని గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉండే పాత నేరచరిత్ర కలిగిన వ్యక్తులు గండికోట సాయి తరుణ్, దుండగుల కృష్ణ, జక్రిపోతుల భీమయ్య, సూర్యపల్లి శేఖర్, హరీష్ కుమార్ ,షేక్ బషీర్, మహమ్మద్ అబ్దుల్ అజీజ్, తదితర వ్యక్తులను సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలనే ఉద్దేశంతో మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సుచరితమందు హాజరు పరిచి ఏడుగురు వ్యక్తులను బైండోవర్ చేసామని తెలిపారు.

## గ్రామదేవతల చల్లని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి





### తంగడపల్లి గ్రామాల్లో ఘనంగా శ్రావణమాస బోనాల వేడుకలు

**చేవెళ్ల ఆగస్టు 20(నినాదం):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాసం పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనూష, సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలోని ముగింపు సందర్భంగా బుధవారం బోనాలు పోచమ్మ తల్లికి సమర్పించారు. ఇళ్ల నుంచి బోనాలు ఎత్తుకొని గ్రామదేవతల ఆలయాల వద్దకు, ఊరి మధ్యలోని బొడ్రాయిల వద్దకు డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో చేరుకున్నారు.బోనాల జాతరను తలపించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని ఇళ్లలో బంధుమిత్రులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలోని తంగడపల్లి మాజీ సర్పంచ్ అనుష సత్య గౌడ్ ఎక్స్ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు గౌడ్ చంద్రయ్య గోపాల్ రెడ్డి గుంగుపల్లి శ్రీపాల్ యాదవ్ మలవాడ రవీందర్ గొంగుపల్లి రాఘవేందర్ ప్రశాంత్ రెడ్డి అరుణ్ షాబాద్ నరేందర్ షాబాద్ నవీన్ రాజు శంకర్ శ్రీకాంత్ మహేందర్ కావలి కృష్ణ రమేష్ గ్రామ భక్తులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో మొగిలి సునీతా రావు పూజలు

**చేవెళ్ల ఆగస్టు 20నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి లు సునీత రావును స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, ఆగస్టు 20 ( నినాదం) :** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని తెలిపారు. చెట్ల ద్వార మాత్రమే మానవాళికి మనోల్లాసం, ఆనందం, ఆరోగ్యం సమకూరుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, కార్యదర్శి అమరేందర్ బాబు, మురళీ కృష్ణ, శేఖర్, శేషు బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ సంతోష, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అశోక్ గౌడ్ , సర్వోత్తమ రెడ్డి, నరేశ్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగించే పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**నాచారం, ఆగస్టు 20 ( నినాదం) :** నాచారం డివిజన్ పటేల్ కుంటలోని గుర్రపుడెక్క ఎఫ్ టి సి యంత్రము ద్వారా తొలగించే పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. తొందర్లోనే పటేల్ కుంట చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. అనంతరం హెచ్ఎంటి చెరువులోకి గుర్రపుడెక్క రాకుండా చర్యలు తీసుకొని దోమలు పెరగకుండా చూస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. పటేల్ కుంట చెరువు మరియు హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు రెండు చెరువులను హైడ్రా ద్వారా తొందర్లోనే సుందరీకరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటోమలజిస్ట్ మాధవరెడ్డి రమేష్, సూపర్వైజర్ నరసింహ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, రామచందర్, యూసుఫ్, బొడ్డు శివ, రాజు గౌడ్, బిక్షపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చేతిరాత పోటీలు

**పారమిత విద్య సంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం):**గురువారం నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల జిల్లాస్థాయి చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ జిల్లా పాలనావిభాగం, విద్యాశాఖ, పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఆంగ్ల చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ ఆగస్టు 21 వ తేదీ నుండి ప్రారంభం కానుందని పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాద్ రావు తెలిపారు. చేతివ్రాత పోటీలలో పాల్గొన దలచుకున్న కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆగస్టు 21, 31 లోపు తమ వివరాలను క్రింద ఇవ్వబడిన గూగుల్ ఫాం లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించి నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ పోటీలను ఆదివారం, సెప్టెంబర్ 7 వ తేదీ న కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఏమైనా సందేహాలు ఉంటే కార్యక్రమ సమన్వయకర్త డిడ్డి.అభినవ్ 8686080005నంబరు ద్వారా సంప్రదించ వచ్చునిందిగా తెలిపారు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కమిషనర్



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం):** కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని బుధవారం రోజు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఆసుపత్రి సూప రింటెండెంట్ వీరారెడ్డి, వైద్య సిబ్బంది, నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది తో కలిసి ఆసుపత్రి ఆవరణలో పర్యటించారు. ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేసి పరిశీలించారు. పలు చోట్ల ఆసుపత్రి పరిశుభ్రత పై సిబ్బంది, పారిశుధ్య అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఆడిటోరియం ను సందర్శించి తనిఖీ చేసి పరిశీలించారు. ఆడిటోరియం పరిసర ప్రాంతం పరిశుభ్రత పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎలాంటి చెత్త కనిపించకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, పారిశుధ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**జిల్లా ఇమ్యూనై జేషన్ అధికారి డాక్టర్ సాజిద అతహరి**



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిని డాక్టర్ సాజిదా అతహరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి, వాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాక్సిన్ కోల్డ్ చైన్ ను పరిశీలించారు.పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాలి చ్చే తల్లులకు తగిన సూచనలను ఇచ్చారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి క్షుణ్ణంగా వివరించి చెప్పినారు. వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వాక్సిన్ రూమ్ కోల్డ్ చైన్ సిస్టమును పరిశీలించినారు. రికార్డ్స్ రిజిస్టర్లను పరిశీలించి వైద్య సిబ్బందికి తగిన సూచనలను ఇచ్చారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు అదించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సర్వెంగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎం రమ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు

## ఇల్లందకుంటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం):**ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునిక ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారని టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చారని శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో:-ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి కనుమల్ల సంపత్ వంగ రామకృష్ణ గాదెపాక పరమేశ్వర్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గంగారం మహేష్ పెద్ది శివకుమార్ గౌడ్ మానస మీసా రాజయ్య భోగం సాయిరాం తోటి కిషన్ బండి మల్లయ్య మర్రి వీరారెడ్డి గొడుకుంట్ల స్వామి బైరెడ్డి కొండారెడ్డి గడ్డి శ్రీనివాస్ మోతె మహేందర్ మంకు ఐలయ్య గొట్టె రాజశేఖర్ తాడెం దిలీప్ దండ్ని తిరుపతి రావుల రాజబాబు దార నరేష్ రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి ఉప్పుల శ్రీనివాసరెడ్డి శాతాల మధు మారేపల్లి వంశీ జక్కు కుమారస్వామి ఆకనపల్లి వెంకటేష్ గుండార కిరణ్ పైడిపల్లి దేవేందర్ ఎండి అజ్గర్ పాషా దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు తిలోదకాలు ప్రజల ప్రాణాలతో చెలగాటలు

**అధ్వాన స్థితిలో మినరల్ వాటర్ ప్లాంట్‌లు**
**పద్ధతులు మార్చకుంటే కఠిన చర్యలు తప్పవు**
**జయశ్రీ వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్**





**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం) :**జమ్మికుంట పట్టణంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని అపరిశుభ్రంగా ప్లాంట్ల నిర్వహణ ఉందని వీటిపై జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించని బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిపై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హోల్ సేల్ షాపును తనకి నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు వెలకట్టలేనివి



**వెల్గటూర్, ఆగస్ట్20 (నినాదం):**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ జయంతి ని పురస్కరించుకొని.. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కూడలి వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.కార్యక్రమంలో వెల్గటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి.,తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఎంపిటిసి రంగు తిరుపతి.,గంద్ర శ్రీకాంత్ రావు,బందెల ఉదయ్ గౌడ్,మెరుగు నరేష్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆలయ కమిటీ డైరెక్టర్ లు కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్ గౌడ్,మేకల సంతోష్,కుశ లక్ష్మణ్, వడ్కాపురం రవి,హరీష్, పోచయ్య, నందయ్య, లక్ష్మణ్, అజయ్, ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రేకుర్తి నేత్ర వైద్యశాలను సందర్శించిన అంతర్జాతీయ లయన్స్ డైరెక్టర్



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** రేకుర్తి నేత్ర వైద్యశాలను అంతర్జాతీయ లయన్స్ డైరెక్టర్స్ జి. బాబు రావు, కే జి. రామ కృష్ణ మూర్తి, సందర్శించి పలు విభాగాలను చూసి, నేత్ర వైద్యశాలలో జరుగుతున్న ప్రగతిని, పరిశుభ్రతను చూసి అభినం దించారు. నేత్ర వైద్యశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ వేణుమూర్తి, చిదుర 'సురేష్ , ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన గొప్ప నేత రాజీవ్..**
**రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నేతలు**




**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం):**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి .సుంకరి రమేష్ .పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాడని మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్క దిద్దారని తెలిపారు. భారతదేశ పౌరులు 18 సంవత్సరాలకే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని అప్పటికే ఉన్న 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కు నిబంధన ను ను 18 సంవత్సరాలకే తగ్గించిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించి చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని వారు తెలిపారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం వాళ్ల తల్లి ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2004,2009లో దేశ ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దక్కుతుందని దేశానికి సేవ చేయడమే కాదు దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అని వారు అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నెరవేర్చడానికి రాహుల్ గాంధీ ఉన్నారని భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధాని చేయడం మన అందరి బాధ్యత అని తెలిపారు.ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశ సాధనల కోసం మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్. దిడ్డి రాము. మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు. సూర్య .కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజ్ ముద్దమల్ల రవి. పంజాల అనిల్ . ఎండి సలీం పాషా. పిడుగు భాగ్యలక్ష్మి . కుదాడి తిరుపతి.మర్రి రామ్ రెడ్డి అశోక్ భాస్కర్ . పాతకాల ప్రవీణ్ .తిరుపతి. ఏగీత అశోక్ శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు విడుదలకై విద్యార్థులతో మరో యుద్ధానికి సిద్ధం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**




**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం):**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు,ఎమ్మార్వో,ఎంపీడీవో ఆఫీస్ ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం విద్యార్థుల జీవితాలతోని చెలగాటమేనని ఈ సందర్భంగా అన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా సచివాలయం ఎదుట భారీ ధర్నా కార్యక్రమాన్ని వేలాది మంది విద్యార్థులతో నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 105 కోట్ల పైచిలుకు బకాయిలు పెండింగ్లో ఉన్నందువల్ల కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నారని కాలేజీ యజమాన్యాల బోధన బోధనేతర సిబ్బందికి వేతనాలు ఇవ్వలేక విద్యార్థులపై భారం మోపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కొన్ని కాలేజీ యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక వారు పై చదువులకు పోలేక ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,,పేద విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పైచదువుకునే విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు లెంకల అనిల్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయకపోతే కలెక్టరేట్ మంత్రుల ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, పయ్యావుల మహేష్, సూరజ్, అశ్విత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట,ఆగస్టు 20 (నినాదం):**బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా బిసి ఆజాద్ ఫెడరేషన్ అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు హుజురాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ, బీసీ ఆజాద్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్త రవీందర్, బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, తాళ్ల రమేష్, బిసి ఆజాద్ ఫెడరేషన్ హుజురాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు, కందుకూరి ఉమాశంకర్, వేముల శ్రీకాంత్, యాట కొండల్ రెడ్డి, చిదురాల శ్రావణ్, జూపాక శివమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి ఇంట విషాదం

**అనారోగ్య సమస్యలతో రెండో అన్న రాజేశం మృతి**
**రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల నివాళి**
**అంతిమయాత్రకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** మానకొండూరు ఎమ్మెల్యే, కాం గ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారు జాము 2.30 గంటల ప్రాంతంలో రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం 67తుది శ్వాస వదిలారు. రాజేశం గత నెల రోజులుగా అనా రోగ్య సమస్యతో బాధపడుతున్నారు. హైదరాబాద్ లో అధునాతన వైద్య చికిత్స అందినప్పటికీ పరిస్థితి విషమించిపోవడం తో రాజేశం ను హైదరాబాద్ ఆసుపత్రి నుంచి కరీంనగర్ లోని ఇంటికి తరలించారు. ఇంటికి చేరిన కొద్దిసేపటికే ఆయన తుది శ్వాస విడిచారు. రాజేశంకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు.మృతి విషయం తెలియగానే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు అధికారులు రాజేశం స్వగృహానికి తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రాజేశం కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఓదారుస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కరీంనగర్ లోని వాల్మీకి నగర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంగడి బజార్, గాంధీ రోడ్ మీదుగా కిసాన్ నగర్ లోని శ్మశాన వాటికకు చేరింది.అంతకు ముందు కిసాన్ నగర్ లోని చర్చ్ లో రాజేశం పార్థివ దేహానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కిసాన్ చేశారు. అనంతరం కిసాన్ నగర్ లో గల గ్రేవ్ యార్డ్ లో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరె పల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్, ట్రాఫిక్ ఏ సీపీలతోపాటు పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామో దర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, నగర మండల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారు రమేష్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకెడి లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, బి.రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బీజేపీ నేతలు

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం)** : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీ నుండి పలువురు నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులుగా గుర్తింపు పొందిన జూపాక సింగిల్ బిడ్డా చైర్మన్ అనుమల్ల శ్యాంసుందర్ రెడ్డి మాజీ పాత్రికేయుడు కట్కూరి మల్లారెడ్డి మాజీ ఉప సర్పంచ్ కట్కూరి కోమల్ రెడ్డి సీనియర్ నాయకులు అనుమల్ల రాజిరెడ్డి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని డిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరం కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి ప్రజల ఆశయాలు నెరవేరి దిశలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండే శ్రీనివాస్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు శాంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం) :** వీణవంక మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బుధవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకాడే సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలకు 5 లక్షల, 30వేల రూపాయలు సివిల్ రిపేర్లు ఎలక్ట్రిఫికేషన్ కొరకు మంజూరు చేయగా అట్టి పనులపై ఇంజనీరింగ్ అధికారులకు ప్రిన్సిపాల్ కు తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు కలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు .ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీధర్ ,కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అధ్యాపకులు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



### ఘనంగా మాజీ మంత్రి

# రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు





**అధికారంలో ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటా**

**మాజీ మంత్రి రెడ్యానాయక్**

**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 20(నినాదం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ 72 వసంతాలు పూర్తిచేసుకుని,73 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ప్రజా నాయకుడు, డోర్నకల్ నియోజకవర్గ ప్రజల ఆశాకిరణం రెడ్యానాయక్ కు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు వారి స్వగృహం ఉగ్గంపల్లిలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా,పేదల పెన్నిధిగా డోర్నకల్ నియోజకవర్గమే దేవాలయంగా,నియోజకవర్గ ప్రజలే తనకు దేవునిగా భావించే గొప్ప నాయకుడు రెడ్యానాయక్, నిత్యం ప్రజలకు సేవ చేయడానికి నియోజకవర్గంలో తన స్వగృహంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఏ ఆపద వచ్చినా కష్టం వచ్చినా నేను ఉన్నా అనే ప్రజల వెనుక కొండంత ధైర్యంగా నిలబడుతూ,అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం తనను నమ్ముకున్న ప్రజలకు అండగా ఉండు అనినిత్యం ప్రజలకు సేవ చేస్తున్న, నిరంతర శ్రామికుడు, రాజకీయ కోవిందుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజా నాయకుడు రెడ్యానాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అన్ని మండలాల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు కదిలి వెళ్లి అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ జన్మదిన శుభాకాంక్షల కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, కాంట్రాక్టర్ అచ్చుతారావు, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్, మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర,బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాలు నాయక్,మాజీ గ్రామ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, అభిమానులు,సోషల్ మీడియా వారియర్స్,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి నీట్ పీజీలో ఆల్ ఇండియా ర్యాంకు



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 20(నినాదం):** వనపర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వైకుంఠ రెడ్డి మనవడు రిత్విక్ రెడ్డి ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 684 మార్కులతో 16వ ర్యాంక్ సాధించాడు. స్వప్న భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో చాలా చురుకైన విద్యార్థిగా ముందున్నాడు. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో చదివిన రిత్విక్ రెడ్డి 2019 నీట్ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ లో గల ఎయిమ్స్ లో మెడిసిన్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎలాంటి కోచింగ్ లు తీసుకోకుండానే ఇంట్లోనే స్వతహాగా ప్రిపేర్ అయ్యి 2025 నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 16 వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో ఒకటవ ర్యాంకు సాధించి తల్లిదండ్రుల లక్ష్యాన్ని చేరుకున్నాడు.

# జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు**

**యూరియా సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలి**

**ఎలాంటి కొరత లేదు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 20(నినాదం)** జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయా లని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలనీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు . బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాల యంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారుల తో సమీక్షించారు. గత రాత్రి జిల్లాకు 510 మె. టన్నుల యూరియా వచ్చిందని ,ఈ యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం ఉన్నంత మేర కేటాయించడం జరిగిందని తెలిపారు. యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువ గా ఉందని తెలిపారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరమున్న రైతులకే పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. పెద్ద రైతులు అనవసరంగా యూరియాను నిలువ ఉంచుకోవద్దని, అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని చెప్పారు. కాగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మొత్తం 19500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు సుమారు 14000 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసా య సహాయ సంచాలకులు ,వ్యవ సాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. యూరియా సక్రమ సర ఫరాలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యం గా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు . తహసిల్దారులు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేయాలని చెప్పారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని, ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసా య అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రవణ్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమ న్న యూరియా, వివరాలను తెలియజేశారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలి



**మహాదేవపూర్ ఆగస్టు 20, ( నినాదం):** ఎరువుల పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వలు రైతులకు అందజేస్తున్న విధానాన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా మోతాదులో అందుబాటులో ఉంచాలని, ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా విహరించాలని ఆయన స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నానో యూరియా పై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత రైతులకే ఎరువుల పంపిణీ చేయాలని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని ప్రశ్నించగా సాగు విస్తీర్ణాన్ని బట్టి రెండు నుండి మూడు బస్తాలు ఇస్తున్నా మని వారు తెలిపారు. ప్రైవేట్ డీలర్లు యూరియాకు ఇతర ఎరువులకు లింకుపెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. అంతేకాకుండా పంటలకు ఒకేసారి యూరియా వేయకుండా విడుదల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎక్కడైనా కొత్త ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే,పి ఎస్ ఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి వ్యవసాయ శాఖ ఈవో సుప్రజ్యోతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**- భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాడిపెల్లి శ్యాంబాబు మాదిగ**




**మల్హర్ ఆగస్టు 19 ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం రుద్రారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేశరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మడిపెల్లి శ్యాంబాబు మాట్లాడుతూ మంథనికి మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోక .పోవడంతో వికలాంగులు వృద్ధులు వితంతువులు అధిక సంఖ్యలో మంథని కి వచ్చి సమస్యల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .వికలాంగుల దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని వృద్ధులు ఒంటరి మహిళలు చేనేతల వికలాంగుల పరిస్థితులు అగమ్య గోచరంగా ఉంటే ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం ఇచ్చిన మాటను పక్కన పెట్టడం చూస్తుంటే వికలాంగులపై చిన్న చూపు ఉన్నదని స్పష్టమవుతుందనీ. ఇప్పటికైనా. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు 6000 వితంతువులకు చేయుత పింఛన్. వృద్ధులకు. ఒంటరి మహిళలకు .చేనేత బీడీ .గౌడన్న .లకు 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పవని. వికలాంగులు ఏకతాటిపై వచ్చి మీ ప్రభుత్వం పై వువ్వెత్తున మరో పోరాటానికి సిద్ధం అయితరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్చార్జులు దుమ్ము వెంకటేశ్వర్లు . రుద్రారపు రామచంద్రం . జిల్లా యువ సేన మంద తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు



**నర్సంపేట, ఆగస్టు 20(నినాదం):** నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ ఆధునిక భారత రూపశిల్పి, భారత యువ శక్తికి ప్రేరణ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. సాంకేతికతను గ్రామీణ భారతానికి చేర్చిన మార్గదర్శి అని, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. మాజి వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్,మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాసి రవి,పంబి వంశీ కృష్ణ,ఉపాధ్యక్షులు కొంపెల్లి విజేందర్ రెడ్డి,వేముల సారంగం గౌడ్,ప్రచార కార్యదర్శి కోయ్యేడి సంపత్, మహిళ కమిటీ పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన,సీనియర్ నాయకులు గాజుల రమేష్, గండు గిరిధర్,ముత్తినేని వెంకన్న లక్కర్స్ రమేష్,రామగోని సుధాకర్,గోపు మహేందర్ రెడ్డి,కొల చరణ్, కాట రగు,సీఎం చంద్రమౌళి,సట్ల సతీష్, ఓర్సు సాంబయ్య,తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, చెన్నబోయిన సాయి శ్రవణ్ దాసు, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఉధృతంగా గోదావరి



**మహాదేవపూర్ ఆగస్టు 20, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్ వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. గోదావరి నదిపై ఎగువన ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తటం, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది సైతం ఉప్పొంగి ప్రవహిస్తుం డటంతో బుధవారం సాయంత్రం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఇన్ఫ్లో 10, 43, 840 క్యూసెక్కులు రాగా అదే స్థాయిలో బ్యారేజీ లోని 85 గేట్ల ద్వారా దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో గోదా వరి తీర లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఎరువుల కొరత




**హైదరాబాద్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల ఎరువుల కొరత అని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం లో 22 లక్షల ఎకరాల్లో వరి సాగుతగ్గినా యూరియా కొరత రావడంలో అర్థంలేదన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతుల కోసం పనిచేయాలని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాని ఎరువుల కొరత, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు వచ్చిందని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు బఫర్ నిల్వలు ఉంటే, ప్రస్తుతం తెలంగాణలో 65 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉదని, ఇది ముందస్తు ప్రణాళిక లేమికి నిదర్శనమని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో నే నెంబర్ వన్ స్థానంలో ఉదంటే అది కేసీఆర్ ప్రభుత్వ ఘనతనే అని ఆయన తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిరంజన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాష్ట్రం తప్పుచేసిందని మాజీ టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ గత పదేళ్లలో తాను ఎన్నడూ రైతులు ఎరువుల కోసం రోడ్లపై నిలబడడం చూడలేదని, కాంగ్రెస్ అధికారం లోకి రాగానే మళ్ళీ సమైక్యాంధ్రలోని పరిస్తితి తెలంగాణ రైతులకు వచ్చిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి అధికారులు ఎరువుల సరఫరా, నిల్వలపై ప్రతీరోజు మానిటరింగ్ చేసే వారిని. అందుకే అప్పుడు ఎరువుల కొరత రాలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని బీజేపీ నేత ప్రకాష్ రెడ్డి అన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి కావాల్సినన్ని ఎరువుల్ని ఇచ్చిందని, అయిన యూరియా కొరత ఎందుకు వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని బీజేపీ నేత అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఇవ్వడానికి కేంద్రం సిద్దంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వమే సక్రమంగా వ్యవహరించాలని అన్నారు. రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులు రోడ్లపై క్యూలైన్‌లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఎరువులను సకాలంలో అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక లోపం వల్లే రైతులు చెప్పులతో లైన్లు కడుతున్నారని సారంపల్లి మల్లారెడ్డి విమర్శించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు ఎ.రమణ కుమార్ అధ్యక్షత వహించగా, ఆర్థిక, సామాజిక విశ్లేషకులు డి.పాపారావు, రైతు నాయకులు వేనేపల్లి పండు రంగారావు, బొర్ల రాంరెడ్డి, సేవాలాల్ నాయకులు హుస్సేన్ నాయక్, సీనియర్ జర్నలిస్టులు గొర్ల బుచ్చన్న, నర్రా విజయ్ లు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా రోడ్డుపై ధర్నా చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారి పేట గ్రామం లోని రైతులకు యూరియా కోసం 365 జాతీయ రహదారిపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం ధర్నా చేశారు. యూరియా కోసం సాగు పనులు మానుకొని పొద్దస్తమానం యూరియా కేంద్రాల వద్ద పడిగాపులు కాసినా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు 365 జాతీయ రహదారిపై ఉదయం రెండు గంటలకు పైగా భారీ ఎత్తున బైటాయించారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారులు కుమ్మక్కయి యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అర్ధ రాత్రి 2 గంటల నుండి గిరిజన మహిళా రైతులు క్యూ లో నిలబడిన టోకెన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అధికార పార్టీ నాయకులకు ఇండ్లకే టోకెన్లు పంపుతున్నారని ఆరోపించారు. వర్షం లోను యూరియా కోసం 8 గ్రామాల రైతులు వేదిక వద్దకు చేరిన యూరియా ఇవ్వడం లేదన్నారు. రెండు రోజుల్లో రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకుని చివరి బుధవారం పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు.ఎంతో నియమ నిష్ఠలతో మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి అమ్మవారిని పూజించారు. డప్పు వాయిద్యాల నడుమ,శివ సత్తుల పునకాలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా బోనాలు నెత్తిన ఎత్తుకుని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పోచమ్మ తల్లి దగ్గరికి చేరి వైభవంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లిని కోరుతూ నైవేద్యాలు సమర్పించారు.

## వనదేవతల మహాజాతరకు

# రూ. 150 కోట్లు

**- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెండేళ్లకోసారి మహాకుంభమేళ తరహాలో మేడారంలో నిర్వహించే వనదేవతల మహాజాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులు మంజూరీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఈ నిధులు విడుదలయ్యాయి. వచ్చే ఏడాది జనవరిలో మహాజాతర నిర్వహించనున్నారు. మేడారంలో శాశ్వత నిర్మాణాల కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహాజాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కాగా మేడారం మహాజాతరకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## దేశ ఆధునీకతలో గాంధీ సేవలు మరువలేనివి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ఆయన సేవలు మరువలేనిదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచదేశాల్లో మన దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి ఎంతో గొప్పవన్నారు. దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. అంతకు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి




**మహాదేవపూర్ ఆగస్టు 20, ( నినాదం):** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిది భాస్కర వెంకటరమణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు చేకుర్తి శంకరయ్య, తిరుపతి రెడ్డి, కదార్ల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వామన్ రావు, వరప్రసాద్, గుడాల శ్రీనివాస్, కోట సమ్మయ్య, వడ్ల సమ్మయ్య, సురేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 20(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని భారతరత్న 6వ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఊదాకరణల పై దృష్టి సారించి కంప్యూటర్లు,టెలి కమ్యూనికేషన్లు వంటి రంగాల్లో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలు ప్రవేశపెట్టారు..రాజీవ్ గాంధీని భారత దేశంలో సమాచార విప్లవ పితామహుడుగా పరిగణించారు.స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసు ను 21 ఏళ్ల వయసు నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని కొని అడుగుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్,మరిపెడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్లాల్ ,సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్,బోర గంగయ్య,గుగులోతు రవి నాయక్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,అలువల ఉపేందర్ ప్రజాపతి,నారెడ్డి చంద్రకాంత్ రెడ్డి,గుండగాని వెంకన్న, కోట వెంకటరెడ్డి, బయ్యా లింగయ్య, గంధసిరి బిక్షపతి,సయ్యద్ సర్వర్, గుండగాని వేణు,షేక్ యాకోబ్ పాషా, బెల్లం రవి, అనంతగిరి రవి,షేక్ అక్బర్, ఉత్తేజ్, గుడికంటి సత్యనారాయణ, గుంటి రవి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు...

## ఆర్చి నిర్మాణ పనుల జాప్యం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం



**మహదేవపూర్ ఆగస్టు 20, ( నినాదం):** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని గోదావరి ఘాట్ వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనుల అలసత్వం పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాళేశ్వరంలోని గోదావరి నది తీర ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆయన గోదావరి ఘాట్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఏఈ అశోక్ ను నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతీ పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. వర్షాలు కురుస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

## భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ

### -మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ఆగస్టు 20 (నినాదం):** భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ సేవకు తనను తాను అంకితం చేసుకున్న మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 1984 నుంచి 1989 వరకు రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానమంత్రిగా పనిచేశారని అన్నారు. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీ భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారని అన్నారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత రాజీవ్ గాంధీ కి చెందుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడని, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని అన్నారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారని, రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లాఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు బూడిద శంకర్, ఎరుకల ప్రవీణ్, కాసిపేట బాపు, భీముని వెంకటస్వామి, పెరవేన లింగయ్య, రాం రాజశేఖర్, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మంథని రాకేష్,సుమన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 20 (నినాదం):** పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.18 సంవత్సరాలకే ఓటు హక్కు కనిపెట్టి యువతకు రాజకీయంగా ఎదగాలని పంచాయతీ సంస్కరణ చేసి యువతకు ఎంతో మేలు కల్పించారు, భారతదేశం హక్కుగా మీద నిలిచిందని అలాగే ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబమని కొనియాడారు. రాబోయే రోజుల్లో రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్,పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,టీపీసీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల శ్రీకాంత్,నెల్లెట్ల కుమార్,యాదవ్ తాడూరి శ్రీమాన్, ఫణీంద్ర భూపతి,తిర్రి శ్రీనివాస్ గౌడ్, నదీమ్, మానుపాటి రవి,కాజా సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లావాసికి ఓయూ డాక్టరేటు ప్రధానం




**పెద్దపల్లి, రూరల్, ఆగస్టు20 (నినాదం):** పెద్దపల్లి మండలంలోని తురుకల మద్దికుంట గ్రామానికి చెందిన సహాయక ప్రొఫెసరు అక్కెపల్లి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీని తెలంగాణా గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాస్ మాట్లాడుతూ,మెషిన్ లెర్నింగ్ ఆధారిత సైబర్ ఇన్ట్రూషన్ డిటెక్షన్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేటును అందుకున్నట్లు తెలిపారు.ప్రస్తుతం విశాఖపట్టణం శ్రీచైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసరుగా శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ నావెల్ ఫ్రేం వర్క్ ఫర్ అనోమలి బేసెడ్ నెట్ వర్క్ ఇంట్రూషన్ డిటెక్షన్ యూజింగ్ ఫీచర్ ఇంటిగ్రేషన్ విత్ డీప్ లర్నింగ్ టెక్నిక్ రంగంలో చేసిన పరిశోధనలు ఆయన అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి.ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, డాక్టర్ పి.వి.సుధ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు.ఈ అధ్యయన ఫలితాలు భవిష్యత్తులో సైబర్ భద్రత రంగానికి కిలకంగా మారనున్నాయి అని వారు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై... ఈటెల గురి

### అభిమానుల కోరిక మేరకు జమ్మికుంటలో కార్యాలయం ఏర్పాటు

### నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు రంగం సిద్ధం





**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం):** ఈటల రాజేందర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. పేద ప్రజలకు ప్రతి నిత్యం అండగా ఉంటూ వాళ్ల కుటుంబాలలో కొత్త కాంతులను వెద జల్లడమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు ఈటల అనడంలో అతిశయోక్తి లేదు. తెలంగాణాలో ఈటల రాజేందర్ అంటే తెలియని వ్యక్తి లేదు. హుజురాబాద్ నియోజకవర్గం అనగానే రాష్ట్రంలో మొదటగా గుర్తుకొచ్చే వ్యక్తి ఈటల రాజేందర్. హుజురాబాద్ ఎమ్మెల్యేగా 20 సంవత్స రాల కాలం పాటు పదవిలో ఉండి మొదటి ఆర్థిక మంత్రిగా తదుపరి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా రాష్ట్రంలోని ప్రజలకు సేవలు అందించి ఏ మూలకు వెళ్లిన ఈటల అంటేనే ఓ బ్రాండ్ అనే మాదిరిగా తనదైన శైలిలో ప్రజల ఆదరణ పొందిన వ్యక్తి ఈటల రాజేందర్. ప్రస్తుతం మల్కాజ్గిరి ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ పైన హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు పెట్టుకున్న ఆశలు అన్ని ఇన్నీ కావు. ఈటల రాజేందర్ నియోజకవర్గానికి వస్తున్నాడు అంటే పదుల సంఖ్యలో వాహనాలతో పాటు వందల సంఖ్యలో ప్రజలు అభిమానులు ఆయన కోసం ఎదురుచూస్తూ ఆప్యాయంగా పలకరించే ఆ మనస్సు కోసం ఎదురుచూస్తూ ఉంటారు. నియోజకవర్గంలో లేకున్నప్పటికీ నియోజకవర్గ ప్రజల బాగు కోసం అను నిత్యం తన ఇంటి తలుపులు తెరిచే ఉన్నాయంటూ వచ్చిన వారందరికీ భోజనము తినిపించి మరి వారి సమస్యలను పరిష్కరించడం ఆయనకు సాటి లేరు మరెవ్వరు. గత కొద్ది రోజుల క్రితం ఈటల నివాసంలో కొంతమంది అభిమానులు నియోజక వర్గంలో తమ ఉనికిని చాటుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈటల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈటల ను నమ్ముకున్న వారికి అవకాశం కల్పించేందుకు తనదైన శైలిలో హుజురాబాద్ నియోజకవర్గంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టారు.

**ప్రతి మండలంలో కార్యాలయం ఏర్పాటు...**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి చెందిన ఎవరో ఒకరు ఈటెల సహాయం పొందిన వారే. తమ సమస్యలను విద్యార్థుల స్కూల్ ఫీజులు కానీ, వైద్య సమస్యలను గురించి గానీ చెప్పుకునేందుకు షామీర్పేట్ కు రావాల్సి వస్తుందని అభిమానులు తమకు అందుబాటులో ఉండే విధంగా ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల కాలంలో కమలాపూర్ కు వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ ఎదుట తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ తనను నమ్ముకున్న వారికి సేవ చేసేందుకు ప్రతి మండలంలో కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు తమ సిబ్బందిని అక్కడ నియమించి సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన వారికి సకాలంలో సేవలు అందించేలా చర్యలు చేపట్టేందుకు స్వీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో స్రవంతి జూనియర్ కళాశాల ఎదురుగా గల ఓ అపార్ట్మెంట్ లో ఈటల కార్యాలయాన్ని సిద్ధం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో ఆ కార్యాలయం అందుబాటులోకి రానున్నట్లు ఈటెల అభిమానులు పేర్కొన్నారు. దీనితో స్థానిక నేతలు ఈటెల రాజేందర్ ఇచ్చిన మాట నిలబెట్టు కుంటున్నారని స్థానిక సంస్థల లో గెలుపే లక్ష్యంగా ఇక్కడి నుండి కార్యాచరణ ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనితో ఈటెల అభిమానులు బిజెపి నాయకుల్లో నూతన ఉత్సాహం కనబడుతుంది.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### మండలంలో పర్యటించిన కలెక్టర్



**సుల్తానాబాద్, ఆగస్టు 20(నినాదం):** సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.బుధవారం ఆయన సుల్తానాబాద్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్ర భుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్య లు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు కలె క్టర్ ఆదేశించారు.12 లక్షల 50 వేల రూపా యల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల వి క్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చే యాలని అన్నారు. రైతులకు సరిపడా యూరి యా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేద ని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతుల కు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చే యాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవ ద్దని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండ ల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక రంగానికి పునాది వేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ

### ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, ఆగస్టు 20 (నినాదం):** భారతదేశాన్ని ఆధునిక దిశగాతీసుకెళ్లిన మహనీయుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు స్పష్టం చేశారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో రాజీవ్ గాంధీ 81జయంతిని పురస్కరిం చుకొని నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు శక్తి నిచ్చినమహనీయుడని,రాజీవ్ గాంధీ టెలి కమ్యూనికేషన్స్రక్షణ వాణిజ్య విమాన యాన సంస్కరణలు అమలు చేశారని కొనియా డారు.వారి ఆశయాలనుపుచ్చుకొని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల కర్తవ్యం అని,ఇందుకోసం సంసిద్ధంకావాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమ్మిరీ శెట్టి రాజలింగం, జూపల్లి తిరుమలరావు, రఫిక్, వేగోళం శంకర్ తోపాటు త దితరులు పాల్గొన్నారు.

## భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి సస్పెన్షన్

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 20(నినాదం):** తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె.రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సి లింగ్ నిర్వహించడానికి ప్రయత్నిం చగా, కె.రవీందర్ సహకరించలే దని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ,శిశు సంక్షే మ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె.రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## దేశ పురోభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర కీలకం

### -రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో కాంగ్రెస్ నాయకులు



**మంథని టౌన్ ఆగస్టు 20 (నినాదం):** ఆధునిక భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రదాత భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలూ వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కుడుదుల వెంకన్న, అజీమ్ ఖాన్,ఎరుకల ప్రవీణ్, బండ కిషోర్ రెడ్డి, పెంటరి రాజు, ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానమంత్రి పదవి చేపట్టి భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అగ్రస్థానంలో నిలిపారని వారు గుర్తు చేశారు. ఈనాడు మనం ఫోన్లు, టీవీలు, ఎలక్ట్రానిక్ వస్తువులను వాడుతున్నామంటే ఆయన చేసిన సంస్కరణల వల్లే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేశారన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు,18 సంవత్సరాల నిండిన యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాహుల్ గాంధీదే నని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో యువతీ, యువకులకు విద్యారంగంలో, ఉపాధి కల్పనలో, రాజకీ యాల్లో వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనలో శ్రీధర్ బాబు, శీను బాబుల నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడు తున్నామన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి ,పెంద్రి సురేష్ రెడ్డి, ఎరుకల ప్రవీణ్, గొటికరి కిషన్ జి బూడిద శంకర్, సీపతి బానయ్య, పేరవేణి లింగయ్య యాదవ్, వి కె రవి, మంథని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



**మంథని ఆగస్టు 20 (నినాదం):** మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇకనైనా అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం మంథని పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ.... సిరిపురం బ్యారేజ్ వద్ద ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ బ్యారేజీ నుండి నీళ్లను వృధా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నాయకులు అన్నారు. భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండుకుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులు తున్నారని ఇది కూడా తెలవకుంటే ఆయన అజ్ఞానానికే వదిలేస్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్ట మధుకర్ అని నాయకులు అన్నారు. చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు అయితదని తెలిపారు. ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకు వచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు ఆకుల కిరణ్, పోలు శివ, అజీమ్ ఖాన్, మంథని సత్యం, బూడిద శంకర్, ఎరుకల ప్రవీణ్, కాసిపేట బాపు, భీముని వెంకటస్వామి, పెరవేన లింగయ్య, రాం రాజశేఖర్, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మంథని రాకేష్,సుమన్ పాల్గొన్నారు.

## ఉపాధి శిక్షణగా నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఐ.టి.ఐ.




**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు20(నినాదం):** నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఐటిఐ ఉపాధిలా మారిందనడంలో ఎలాంటి సందేహమే లేదు.పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ లో టాటా కంపెనీ కోర్సు రావడంతో నిరుద్యోగులకు ఓ వరంల మారింది. ప్రభుత్వ ఐటిఐ లో చదువుకున్న విద్యార్థులు హైదరాబాదులో ఉద్యోగం రావడంతో ఉపాధి బాట పట్టారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఐటిఐ లో టాటా కంపెనీ నూతన కోర్సులు తీసుకు రావడంతో నిరుద్యోగ యువకులు ఆ కోర్సులలో చదువుకొని తమ ప్రావీణ్యం చాటుతూ ఉపాధి బాట పట్టారు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లు చదువుకున్న విద్యార్థులు ఇన్ఫోసిస్ హైదరాబాదులోని తుక్కుగూడలో వారికి అపాయింట్మెంట్ లెటర్ రావడంతో హైదరాబాద్కి ఉద్యోగరీత్యా తరలి వెళ్లారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ ఐ.టి.ఐ లో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా లభిస్తున్నా యంటూ తాము టాటా కంపెనీ ప్రవేశపెట్టిన మ్యానుఫ్యాక్చరింగ్ 1 ఇయర్ కోర్స్ చదవగా అపాయింట్మెంట్ లెటర్ రావడంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హైదరాబాదు కు తరలి వెళ్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి రోహిత్ గౌడ్, సుమిత్,ఆదిత్య, ముఖేష్,పి సాయి, కిరణ్, ఏ సాయికిరణ్, ఫరాజ్, నితిన్, ఏ శివమణి, అభి, శివకుమార్, యశ్వంత్,అభిలాష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుక



**ధర్మారం ఆగస్టు 20 (నినాదం):** మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా ఆయన చేసిన సేవలు కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, వైస్ చైర్మన్ ఆరిగే లింగయ్య, కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొల్లి స్వామి, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు అజయ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోగాల తిరుపతి, కొత్త నర్సింహులు, ఉతెం రాజయ్య,కమలేష్, , శంకరయ్య, ఓరేం చరంజీవి,కంపెల్లి రాజేశం, ధ్యాగే టి ఉదయ్,,గంగరెడ్డి,రాజేందర్ రెడ్డి ,సతీశ్, ,లచ్చయ్య,విరుపల్, నరేష్, స్వామి,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కవితకు చెక్.. గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 20(నినాదం):** బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీ జీకెఎస్) గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో యూనియన్ లో పదేళ్లకు పైగా గౌరవ అధ్యక్షురాలుగా ఉన్న కవిత సింగరేణిలో తెలంగాణ జాగృతి, హెచ్ ఎం ఎస్ కలిసి పనిచేయడానికి నిర్ణయించింది. దీంతో ఆమె స్థానంలో కొప్పుల ఈశ్వర్ ను నియమించారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ కేంద్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగినది. నూతన బొగ్గుగనుల కేటాయింపు, సింగరేణి కార్మికులకు ఐటీ మినహాయింపు,సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 40 వేల కోట్లు వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు. లాభాల వాటా ప్రకటించాలని,యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని,బదిలీ వర్కర్ కార్మికులను పర్మనెంట్ చేయాలి,గత మెడికల్ బోర్డు లో జరిగిన అన్యాయం గురించి చర్చించి పోరాటం చేయాలని నిర్ణయించారు.కెసిఆర్ వల్ల సింగరేణ లో వారసత్వ ఉద్యోగాలు -దివాక ర్ రావు, మాజీ ఎమ్మెల్యే సింగరేణిలో గతంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను మాజీ సీఎం కెసిఆర్ కారుణ్య నియామకాల ద్వారా పునరుద్ధరించడం జరిగింద ని మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. దీంతో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. కెసిఆర్ కృషి వల్ల కార్మికులకు అనేక హక్కులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు ఎన్నికైన ఈశ్వర్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోల్ బెల్ట్ ఏరియాలోని మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు, సుమన్, చిన్నయ్య అధ్యక్షులు మిర్యాల రాజ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి గారు శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉపాధ్యక్షులు బండి రమేష్ గారు, మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ గారు, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య గారు, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ గారు, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి గారు, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండిలాల, గడ్డం వెంకటరెడ్డి పాల్గొన్నారు...

## జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**సుల్తానాబాద్, ఆగస్ట్ 20(నినాదం):** జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పె ద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్షకు జిల్లా జాతీయ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు మల్యాల సంజీవ్ సంఘ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, పెండిం గ్లో ఉన్న స్కాలర్షిప్, రియెంబర్స్మెంట్ బకాయిలు చెల్లించా లని ,ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి కోరారు. అలాగేసంక్షేమ హాస్టళ్లకు సొం త భవనాలను నిర్మించాలి అని ,దరఖాస్తు చేసుకున్నవిద్యార్థికి గురుకులాల్లో సీటు కేటాయించా లి అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కీంను అమలు చేయాలి అని, ఇట్టి విషయాలనుప్రభుత్వందృష్టికి తీసుకెళ్ళి డిమాండ్లను సత్వరంగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసాని లెనిన్,శిలారపు మహేష్ ,కళావేనా మహేష్,ఈరావేనా రాజేందర్ తదిత రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తీరు బాగాలేకనే పార్టీ మారుతున్నాం

### -కొంగ సత్యనారాయణ



**కాగజ్ నగర్, నినాదం :** బిజెపి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ పనితీరు బాగాలేకనే బిజెపి పార్టీని వీడుతున్నానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ తెలిపారు. పది సంవత్సరాలుగా పార్టీకి అహర్నిశలు కష్టపడి పని చేశాను ఈరోజు సిర్పూర్ నియోజకవర్గం లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు పొందడానికి నా సహాయశక్తులకు కృషి చేశానని పార్టీ సిద్దాంతాలకు అనుకూలంగా అధిష్టానం ఎవరు నిర్ణయించిన వారికి నా వంతు కృషి చేశానని ఆవేదన వ్యక్తం చేశారు అంతకుముందు వివిధ పార్టీలో నుండి కేవలం ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించి బిజెపి పార్టీలో చేరిన పాల్వాయి హరీష్ ను కూడా తమ భుజాలపై వేసుకొని ఎమ్మెల్యే గెలిపించుకోవడంలో కీలక పాత్ర పోషించాలని అతను గెలిచిన తర్వాత కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేసి మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాడు బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్నికల్లో కూడా తన ఏకపక్ష నిర్ణయంతో ఇతర సీనియర్ నాయకులైన వారిని ఎవరిని సంప్రదించకుండా ఏకపక్ష ధోరణితో వ్యవహరించారని అన్నారు.

## యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 20(నినాదం)** బ్యాంక్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నస్పూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాగర్ పేర్కొన్నారు. బుధవారం సింగరేణి పాఠశాల విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బ్యాంకు పనితీరు మరియు ప్రాముఖ్యత , సైబర్ నేరాలు, బ్యాంకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రతిరోజు కొత్త కొత్త పద్ధతిలో మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**
**వర్షాకాలంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి**
**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం) :** రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభు త్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి, ఐసీయూలో రోగులకు అందించే చికిత్సను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ఆసుపత్రి అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లా డారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు తెలుసుకు న్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులతో ప్రత్యక్షంగా మాట్లా డారు. ఈ సందర్భంగా వారు పొందుతున్న వైద్యసేవల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల అవసరాలు, చికిత్స విధానం, మందుల అందుబాటు వంటి అంశాలపై సమ గ్రంగా ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల కారణంగా ఆసుప త్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదే శించారు. అవసరమైన ఔషధాలు, పరీక్షా సదుపా యాలు, శుభ్రమైన వసతులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. ప్రతిరోజు ఓపీకి ఎంత మంది వస్తున్నారు అని కలెక్టర్ఆరా తీశారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటు లో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ సంద ర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచిం చారు, సీజనల్ జ్వరాలపై సమయానికి గుర్తింపు, సరైన చికిత్స చాలా ముఖ్యమని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగిని శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మందులు, పరీక్షలు తక్షణమే అందించాలన్నారు. టైఫాయిడ్, కలరా, చికెన్‌గున్యా, మలేరియా,డెంగ్యూ, మొదడు వాపు, జ్వరం,ఫైలేరి యా, వీరోచనాలు, తదితర అంటువ్యాధులకు అవసరమైన మందులు చికిత్స అందించేందుకు ఆస్పత్రి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే రోగుల వ్యక్తిగత, పరిశుభ్రత తో పాటు ఆసుపత్రి పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధుల వ్యాప్తికి జరగకుండా కట్టడి చేయాలన్నారు ,కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రత, దోమలు, ఈగలు కీటకాలు, పందులు, తదితర జంతువుల ద్వారా సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించాలని, అలాగే రోగుల వ్యక్తిగత, పరిశుభ్రత తో పాటు ఆసుపత్రి పరిసరాల అపరిశు భ్రత అంటు వ్యాధుల వ్యాప్తి జరగకుండా కట్టడి చేయాలన్నారు . ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి ఆర్.యం.వో డాక్టర్ అజీమ్, డాక్టర్ రోహిత్, డాక్టర్ ప్రమోద్, ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

## ఇంద్రధనస్సు కాంతిలో త్రివర్ణ పతాకం



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం) :** చిరుజల్లులతో కూడిన వర్షముతో పాటు ఎండ వేడిమి లో సప్తవ ర్ణాల ఇంద్రధనస్సు ఒక్కసారిగా ఆకాశంలో మెరిసింది. జమ్మికుంట పట్టణంలోని ఇంద్రధనస్సు కాంతిలో జాతీయ పతాకం రేపరేపలాడడం అంద రినీ విశే షంగా ఆకట్టింది. ఈ దృశ్యాన్ని చూసిన వారందరూ వారి సెల్ఫోన్లో క్లిక్ మనిపించారు.

## కాప్రాలో అక్రమ కమర్షియల్ భవనం సీజ్

**నినాదం కథనానికి స్పందన**

**నినాదం పత్రికలో కథనం**
**అధికారులపై పెరిగిన వత్తిడి**
**కదిలిన సిబ్బంది..**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు20,(నినాదం):** కాప్రా సర్కిల్ శ్రీరామ్ నగర్ కాలనీ కాల్ పబ్లిక్ స్కూల్ లైన్ ప్రధాన రహదారి వెంట


నినాదం
కోర్టు ఆదేశాలను లెక్కచేయని బిల్డర్

భూమి వివాదంలో ఉంది. తమకు పలు కుబడి ఉంది అని యథేచ్ఛగా ఇక్కడవ్యాపార భవనం నిర్మాణం చేపట్టారు. అయితే స్థానికులు చెప్పిన వివరాల ఆధారంగా గత కొద్ది రోజుల క్రితం "కోర్టు ఆదేశాలను లెక్క చేయని బిల్డర్" అంటూ నినాదం పత్రిక కథనం వచ్చింది. దీనిపై బిల్డర్ తమ ప్రతినిధికి బెదిరింపు కాల్స్ కూడ చేయడం కూడ జరిగింది. వస్తున్న వరుస కథనాలకు సంబంధించి టౌన్ ప్లాన్ అధికారులపై వత్తిడి పెరగడంతో సీజింగ్ ఆర్డర్ ఇస్తూ నోటీసు పంపారు. అయినా బిల్డర్ నిర్మాణ పనులు చేస్తుండటం తో మంగళ



వారం టౌన్ ప్లాన్ అధికారులు పర్యవేక్షణ లో పనులు నిలుపుదల చేసి సీజ్ చేస్తూ బోర్డులు పెట్టారు. నోటీసులను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా జీహెచ్ఎంసి అధికారులు ప్రకటించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై కమిషనర్ గౌష్ ఆలం సమీక్ష

**నెలవారీ నేర సమీక్ష సమావేశం**
**నిర్వహించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవే క్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి మరియు సంక్షేమ కమిటీలతో సమావేశాలు నిర్వహిం చాల న్నారు.పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పా రు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై మరియు ఇన్‌స్పెక్టర్ అధి కారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల



నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుచేయడం వలన నేరాలు చేదన, అదుపు చేయగలమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఏ ఆర్. భీంరావు, ఏసీపీలు, వెంకటస్వామి టౌన్, హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి ట్రాఫిక్, శ్రీనివాస్ ఎస్బి, వేణుగోపాల్ సీటీసీ, సతీష్ , విజయకుమార్ రూరల్, శ్రీనివాస్ జి సీసీఆర్బి , నర్సింహులు సీసీఎస్ లతో పాటు కమీషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్.ఓ. లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జిపివై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు,




స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖా స్తులను పరిష్కరించాలని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదు పు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు.15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


NINADAM CINEMA

## ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్


**అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకె క్కుతోన్న 'ఫౌజీ' సిని మా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించ డంతో అది క్షణాల్లో వైర లైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పంది ంచిం ది. కఠిన చర్యలు తీసుకుం టామని పేర్కొంది. ఈ సిని మా కోసం ఎంతోమంది ఎదురుచూ స్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమ యంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విష యం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుం టాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియా డికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపిం చనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడా నికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనల కు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.



## బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు




భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

## హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.




## సోషల్ మీడియా కామెట్స్ పట్టించుకోను

**పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది**

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంట ర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

## మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

**బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్**



నందమూరి అభిమానులతో పాటు సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికి లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787